


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 6 సంచిక: 11, పేజీలు - 08
ఆదివారం, జులై 5, 2026 వెల: 5 రూ/.




హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## మళ్లీ బీఆర్ఎస్ దోపిడీ రాజ్యం
# రాకుండా చూడాలి
### మిడ్జిల్ సభలో రేవంత్ పిలుపు

- మిడ్జిల్ మండలంలో రూ.10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మిడ్జిల్ ప్రజలు తనను అక్కున చేర్చుకున్నారన్న సీఎం రేవంత్
- కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలకు పిలుపు
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై సీఎం రేవంత్ ఆగ్రహం
- కేసీఆర్ కు 1000 ఎకరాలు ఫార్మ్ హౌస్ ఎలా వచ్చింది.?
- 2034 వరకూ కాంగ్రెస్ దే అధికారమన్న సీఎం రేవంత్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానానికి అండగా నిలిచిన మిడ్జిల్ గడ్డపై శనివారం భావోద్వేగ ప్రసంగం చేశారు. తాను రాజకీయాల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ కృతజ్ఞత 2లో..



# ఆస్ట్రేలియా వస్తే చంపుతాం
### - ప్రధాని మోదీకి ఆగంతకులు బెదిరింపులు



**న్యూఢిల్లీ** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఆస్ట్రేలియా వస్తే చంపుతామని వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో భారత ప్రధానిని చంపుతామని బెదిరిస్తూ పెట్టిన పోస్ట్ కలకలం రేపడంతో ఆస్ట్రేలియా పోలీసులు ఐపీ అడ్రస్‌ను గుర్తించారు. దీంతో కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపట్టారు. జులై 9న మెల్‌బోర్న్‌లో మోదీ కార్యక్రమం ఉండటంతో అప్రమత్తమయ్యారు. మెల్‌బోర్న్ మీట్స్‌కు ఆస్ట్రేలియా పోలీసులు భద్రత కల్పించారు. "ఈ కార్యక్రమం జరిగేటప్పుడు స్టేడియం పైకప్పులు మూసివేయడం మంచిది, లేకపోతే అతను (మోదీ) చావు కోసం ఆస్ట్రేలియాకు వస్తారు" అని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఈ విషయాన్ని అదే రోజు ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులకు నివేదించినట్లు 'ది ఆస్ట్రేలియా టుడే' పత్రిక తెలిసింది.

విశ్వసనీయ వర్గాలు 'ది ఆస్ట్రేలియా టుడే'కు తెలిపిన వివరాల ప్రకారం దర్యాప్తు అధికారులు విచారణలో భాగంగా ఆ పోస్ట్‌కు సంబంధించిన ఐపీ అడ్రస్‌ను గుర్తించారు. అధికారులు ఆ పోస్ట్‌కు సంబంధించిన పరిస్థితులను, ఏవైనా నేరపూరిత చర్యలు జరిగాయా? అనే దానిపై దృష్టిసారించారు. ప్రధానమంత్రి మోదీ ఆస్ట్రేలియా అధికారిక పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ బెదిరింపు ఆరోపణలు వచ్చాయి. ఈ పర్యటనలో ఆయన మెల్‌బోర్న్ సమావేశంతో సహా ద్వైపాక్షిక సమావేశాలు, పలు సామాజిక కార్యక్రమాలలో 2లో..

## పార్టీ పేరు మార్చాలంటూ
# కవితకు ఈసీ ఆదేశం
### - ఈసీ అభ్యంతరాలపై ఘాటుగా స్పందించిన కవిత

- 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని ఈసీ సూచన
- కొత్త పేర్లు పంపకపోతే పార్టీ దరఖాస్తును క్లోజ్ చేస్తామని హెచ్చరిక
- కొత్త పేర్లు పంపే ప్రసక్తే లేదన్న చెప్పిన కవిత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కవిత పార్టీ ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేన మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న ఎన్నికల సంఘం టీఆర్ఎస్ పార్టీ పెట్టుకునేందుకు అంగీకరించడం లేదు. కచ్చితంగా పేరు మార్చాల్సిందేనంటూ కవితకు లేఖ రాశారు. పదిహేను రోజుల్లో మూడు ప్రత్యామ్నాయాలు ఇవ్వాల్సిందేనంటూ స్పష్టం చేశారు. లేకుంటే రిజిస్ట్రేషన్ చేసుకున్న పార్టీ ఆటోమేటిక్‌గా ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రద్దు చేస్తామని తేల్చేశారు. దీనిపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను న్యాయపోరాటం చేస్తానంటూ ప్రకటించారు. 2లో..

### నా కొడుకుని పోలీసులే చంపేశారు
- మెజిస్ట్రీరియల్ విచారణలో సాయికృష్ణ తల్లి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కృష్ణలంక పోలీస్ స్టేషన్లో సాయికృష్ణ లాకప్ డెత్ ఘటనలో బాధితుడి తల్లి విజయలక్ష్మి సంచలన ఆరోపణలు చేశారు. విచారణ సందర్భంగా ఆమె అధికారుల ముందు తన గోడును వెళ్లబోసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'నా కొడుకును మేకులు కొట్టి 2లో..

## కుప్పాన్ని 'స్వర్ణ కుప్పం'గా
# తీర్చిదిద్దడమే లక్ష్యం

- రూ.118 కోట్లతో ఆధునిక బస్ స్టేషన్, డిపో నిర్మాణానికి శంకుస్థాపన
- కర్నూలు జిల్లా జొన్నగిరి తరహాలోనే కుప్పంలోనూ బంగారు గనులు ఉన్నాయని వెల్లడి
- గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు, సీమలో ఫ్యాక్షన్ యుగం ముగిసిందని స్పష్టీకరణ



అమరావతి (ప్రశ్న న్యూస్) తన సొంత నియోజకవర్గమైన కుప్పాన్ని ఒక అభివృద్ధి కేంద్రంగా, దేశానికే ఆదర్శంగా నిలిపే 'స్వర్ణ కుప్పం' నిర్మాణానికి నాంది పలుకుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కుప్పం పర్యటనలో భాగంగా రూ.118 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక ఆర్టీసీ బస్ స్టేషన్, డిపో పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించిన చంద్రబాబు, అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూనే గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు.

**కుప్పంలోనూ బంగారు గనులు**

కర్నూలు జిల్లా జొన్నగిరిలో గోల్డ్ ఫీల్డ్స్ ప్రారంభించామని తెలిపారు. ఇప్పుడు కుప్పం ప్రాంతంలోనూ బంగారు గనులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారని చంద్రబాబు సంచలన విషయం వెల్లడించారు. 2లో..

# రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ అప్పుల కుప్పగా మార్చాయి
- రూ. 10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై రుద్దారని మండిపాటు
- రాష్ట్రం అభివృద్ధిపథంలో సాగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణను అప్పుల కుప్పగా మార్చడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా లేదు అంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలో శనివారం పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మండిపడ్డారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తూ ఏకంగా రూ.10 లక్షల కోట్ల మేర అప్పుల భారాన్ని సామాన్యుడి నెత్తిన రుద్దారని దుయ్యబట్టారు. ఈ తరహా బాధ్యతారాహిత్యమైన ధోరణి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మన రాష్ట్రం కూడా పాకిస్థాన్, శ్రీలంకల మాదిరి దివాలా తీసే దుస్థితికి చేరుకుంటుందని హెచ్చరించారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కి ప్రగతిపథంలో పయనించాలంటే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో కొనసాగుతున్న ప్రతి చిన్న అభివృద్ధి వెనుక మోదీ సర్కార్ పంపిన నిధులే ఉన్నాయని గుర్తుచేశారు. పల్లెల ప్రగతి కోసం ఢిల్లీ నుంచి నేరుగా వస్తున్న ఆర్థిక సంఘం నిధులను సైతం ఇక్కడి పాలకులు జీతాల చెల్లింపుల కోసం దారిమళ్లిస్తున్నారని సంజయ్ 2లో..

# జూలై 20 నుండి
## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
- చట్టసభల ముందుకు రాజ్యాంగ సవరణ బిల్లులు!

2లో..



## ముంబైని ముంచెత్తిన
# భారీ వర్షాలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

2లో..



## రంకెలు వేస్తే..
### అంకెలు మారుతాయా.?
- భట్టి విక్రమార్క అసత్యాలు చెప్తున్నారన్న హరీష్ రావు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసత్యాలు చెబుతున్నారని, హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో లేని అప్పులను ఉన్నట్టుగా చూపిస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న వైఫల్యాల నుంచి, తమపై జరుగుతున్న డ్యామేజ్ నుంచి తప్పించుకునేందుకే భట్టి విక్రమార్క ఇప్పుడు కొత్త డ్రామాలకు తెరలేపారని, అందులో భాగమే ఇలా మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. హరీశ్ రావు మాట్లాడుతూ 'ఎన్నికల ముందు ప్రజలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక 2లో..

## నన్ను అడ్డుకోవాలంటే..
# నన్ను చంపాల్సిందే
### రెబల్స్‌పై మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు



కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఏమాత్రం తగ్గడం లేదు. ఆ పార్టీకి చెందిన 80 మంది ఎమ్మెల్యేల్లో మెజార్టీ సంఖ్య రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని రెబల్స్ వర్గం ఏర్పడటం, లోక్‌సభ ఎంపీలు తిరుగుబాటుతో 'అసలైన తృణమూల్ ఎవరు?' అనే వివాదానికి తెరలేపింది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులకు సవాల్ విసిరిన దీదీ 'నేను ప్రాణాలతో ఉన్నంత వరకు నన్ను ఆపడం మీవల్ల కాదు' అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

రెబల్స్‌ను ద్రోహులుగా అభివర్ణించిన మమతా బెనర్జీ తనవైపు ఉన్నవారికే తృణమూల్ గుర్తు దక్కుతుందని స్పష్టం చేశారు. దీంతో రెబల్స్ చట్టపరమైన సుదీర్ఘ పోరాటాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని పరోక్షంగా తేల్చిచెప్పారు. "పార్టీ గుర్తు ఎక్కడికీ పోదు నన్ను ఆపాలనుకుంటే నన్ను చంపాల్సిందే" అని పేర్కొన్నారు. దీదీకి అత్యంత నమ్మకస్థురాలిగా గుర్తింపు పొందిన చంద్రిమా భట్టాచార్య టీఎంసీ బెంగాల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, రెబల్స్ వర్గంలో చేరారు. దీనిపై కూడా మాజీ సీఎం స్పందించారు. 'చంద్రిమా భట్టాచార్య ఈ రోజు రాజీనామా చేశారు, ఇదివరకు ఆమె కొడుకు రెబల్స్‌తో చేతులు కలపడం వల్ల తలెత్తిన పరిస్థితుల నేపథ్యంలో తాను కూడా రాజీనామా చేస్తానని ముందే సమాచారం ఇచ్చారు' అని అన్నారు.

అలాగే, తిరుగుబాటు వర్గం తనకు ఆఫర్ చేసి 'సలహాదారు' పాత్రను దీదీ తిరస్కరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాను వారితో చేతులు కలపబోనని స్పష్టం చేశారు. 'రాజీనామా చేయడం అనేది ఆమె ఇష్టం కానీ, నేను మాత్రం వారితో చేతులు కలపను' అని అన్నారు. ఒత్తిడికి లొంగిపోయే తిరుగుబాటుదారులు పార్టీకి ద్రోహం చేశారని ఆరోపించారు. 'కానీ, నేను బీజేపీ ముందు తలవంచను నా పార్టీ ఏ రకమైన ఒత్తిడికి లొంగదు" అని ఉద్ఘాటించారు. పార్టీ ఆఫీసును రెబల్స్ స్వాధీనం చేసుకోవడంపై కూడా దీదీ మాట్లాడారు "నిన్న టీఎంసీ కార్యాలయానికి వెళ్లి దానికి తాళం వేసిన 2లో..

# మళ్లీ బీఆర్ఎస్ దోపిడీ రాజ్యం రాకుండా చూడాలి

సభలో సీఎం పాల్గొన్నారు. 2006 జులై 4న మిడ్జిల్ మండల ప్రజలు నన్ను స్వతంత్ర జడ్పీటీసీ అభ్యర్థిగా ఆశీర్వదించారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా కేవలం నమ్మకంతో గెలిపించారు. ఆరోజు మిడ్జిల్ ప్రజలు నాటిన చిన్న మొక్క ఇవాళ మీ దయవల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి అనే మహా వృక్షమైంది అంటూ కృతజ్ఞతలు చాటుకున్నారు. ఇదే వేదికపై తనపై పోటీ చేసి ఓడిపోయిన రబ్బానీని గుర్తుచేసుకుంటూ ఆయనకు ప్రభుత్వంలో తగిన బాధ్యత ఇస్తామని, తన వల్ల ఎవరికీ నష్టం జరగకూడదన్నదే తన ఆలోచన అని ఉదారత చాటారు. గతంలో హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి లాంటి మహామహులు ఈ పాలమూరు బిడ్డలేనని రేవంత్ కొనియాడారు. ఈ కృతజ్ఞత సభలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి మార్క్ పొలిటికల్ అటాక్‌కు వేదికగా మారింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుల అహంకారాన్ని ఎండగడుతూ సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకారానికి, అహంభావానికి కూడా ఒక హద్దు ఉంటుంది. తెలంగాణ కోసం పోరాడిన ప్రజా గాయకుడు గద్దరన్నను ఎర్రటి ఎండలో గడీల ముందు 4 గంటల పాటు నిలబెట్టిన వాడ్ని మనం క్షమించాలా వద్దా అని ప్రశ్నించారు. ఆనాడు గద్దరన్నను అవమానించినందుకు కేసీఆర్‌కు ఉరిశిక్ష వేసినా తక్కువే అంటూ ఉద్వేగానికి లోనయ్యారు. ప్రజాపాలన పోవాలని కాంక్షిస్తున్న కేసీఆర్, అరుంధతి సినిమాలో పశుపతిని గొలుసులతో బంధించినట్లు ఫామ్‌హౌస్‌లోనే కుంగి కృశించి పోవాలని, తెలంగాణ ప్రజలు ఆయనను అక్కడే బంధించారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. రాజకీయ నాయకులు, అధికారులు మాట్లాడేది వింటే అర్థముంది కానీ కన్నబిడ్డలు, ఆడబిడ్డలు తమ ఇంటాయనతో మాట్లాడే వ్యక్తిగత విషయాలను వినేవాడు అసలు మనిషేనా ఆయన అసెంబ్లీకి రాడు కానీ మన ఫోన్లు వినడానికి మాత్రం వస్తాడు అంటూ కేసీఆర్ తీరుపై మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన రూ. 8.50 లక్షల కోట్ల అప్పుల లెక్కలపై మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారని, దానికి సమాధానం చెప్పే దమ్ము గులాబీ నేతలకు ఉందా అని రేవంత్ నిలదీశారు. తెలంగాణలో పేదలకు ఇళ్లు ఇవ్వకుండా, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ ప్రశ్నాపత్రాలను పల్లీబఠాణీల్లా అమ్ముకున్న పాపం బీఆర్ఎస్‌దేనని విమర్శించారు. దొరల దురహంకారాన్ని పాలమూరు గడ్డపై మరోసారి బొంద పెట్టాల్సిన అవసరం ఉందని కేడర్‌కు పిలుపునిచ్చారు. వందేళ్లుగా దేశంలో ఎక్కడా జరగని 'కులగణన'ను తమ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచిందని సీఎం గర్వంగా ప్రకటించారు.

ఈ పర్యటనలో భాగంగా మిడ్జిల్ మండలంలో రూ. 10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ మండలాన్ని ప్రత్యేకంగా దత్తత తీసుకోవాలని భట్టిని కోరారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తూ, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ నిజమైన ప్రజాపాలన అందిస్తున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబానికి గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలంతా ఆలోచించాలని మళ్లీ వారి దోపిడీ రాజ్యం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని సీఎం రేవంత్ రెడ్డి మిడ్జిల్ సభ ముఖంగా పిలుపునిచ్చారు

# కుప్పాన్ని 'స్వర్ణ కుప్పం'గా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆ బంగారు నిక్షేపాలను వెలికితీసి, 'స్వర్ణ కుప్పం' ఆవిష్కరణకు నిజమైన అర్థం కల్పిస్తామని ప్రకటించారు. మైక్రో ఇరిగేషన్‌లో దేశానికే ఆదర్శంగా నిలిచిన కుప్పం మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. హంద్రీ-నీవా జలాలతో 110 చెరువులు నింపామని గుర్తుచేశారు. రాయలసీమను ఉద్యాన హబ్?గా మార్చే 'పూర్వోదయ' ప్రాజెక్టుకు వచ్చే నెల మదనపల్లెలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు.

### ఉద్యోగాల కేంద్రంగా కుప్పం

ఒకప్పుడు ఎన్టీఆర్ హయాంలో కుప్పంలో బస్ స్టేషన్‌కు శంకుస్థాపన జరిగిందని, ఇప్పుడు అదే స్థానంలో సౌర విద్యుత్ వంటి ఆధునిక సదుపాయాలతో మోడల్ బస్ స్టేషన్, డిపో నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. కుప్పాన్ని స్వర్ణ కుప్పంగా మార్చే క్రమంలో పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. "ఉద్యోగాల కోసం కుప్పం యువత బయటకు వెళ్లడం కాదు, ఇతర ప్రాంతాల వారు ఉద్యోగాల కోసం కుప్పానికి వచ్చే పరిస్థితి కల్పిస్తాం" అని ఆయన ఉద్ఘాటించారు. ఒక్క రోజులోనే రూ. 9,322 కోట్ల పెట్టుబడులతో 30 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఒప్పందాలు జరిగాయని, వీటి ద్వారా సుమారు 80 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ప్రఖ్యాత అడిడాస్ ఫుట్‌వేర్ సంస్థతో పాటు టూ సీటర్ ట్రైనీ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ, డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కుప్పానికి వస్తున్నాయని వెల్లడించారు.

### కాలుష్య రహిత, సుస్థిర అభివృద్ధి

ఎస్సీ, ఎస్టీలకు సోలార్ రూఫ్‌టాప్ ద్వారా ఉచిత విద్యుత్, బీసీ, ఓసీలకు రూ. 552 కోట్లతో సౌర విద్యుత్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. 'నెట్ జీరో' విధానంలో భాగంగా ఇళ్లపైనే కూరగాయలు పండించుకోవడం, ఈ-సైకిళ్ల వాడకం పెంచి కుప్పాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కుప్పంలోని బ్లూ గ్రానైట్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని 'హెరిటేజ్ గ్రానైట్ క్లస్టర్' ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

### గత పాలనపై తీవ్ర విమర్శలు

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కుప్పంపై కక్ష కట్టిందని, అభివృద్ధిని అడ్డుకుందని చంద్రబాబు ఆరోపించారు. "నీళ్లు తెచ్చామని సినిమా సెట్టింగులు వేసి డ్రామాలు ఆడారు. 2019-24 మధ్య నన్ను నా నియోజకవర్గంలోనే తిరగనివ్వకుండా అడ్డంకులు సృష్టించారు. నాకు సహకరించిన వారిని వేధించారు" అని మండిపడ్డారు. రాయలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, ఇప్పుడు అభివృద్ధే తమ అజెండా అని స్పష్టం చేశారు. సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. వివేకానందరెడ్డి హత్య, కోడికత్తి డ్రామా, డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం ఘటనలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎండగట్టారు.

### 'మావిగన్' అంటూ గొడ్డలి పార్టీ వింత వాదన

రాజధానిపై గత ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడిందని విమర్శించారు. ప్రజలందరూ అమరావతినే రాజధానిగా కోరుకుంటుంటే, 'గొడ్డలి పార్టీ' మాత్రం వాటికన్ తరహాలో 'మావిగన్' కావాలంటోందని ఎద్దేవా చేశారు. గొడ్డలి పార్టీ అని తాము అనడం కాదని, వారే అంగీకరిస్తున్నారని వ్యాఖ్యానించారు. కుప్పం అభివృద్ధికి సుర్బానా జురాంగ్, ఐఐటీ కాన్పూర్ వంటి సంస్థల సహకారంతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ఎలిఫెంట్ సఫారీ, రాక్ క్లైంబింగ్ వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజా భాగస్వామ్యంతో కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా వస్తే చంపుతాం

పాల్గొంటారని భావిస్తున్నారు. పర్యటనకు వచ్చే ప్రభుత్వాధినేతలపై వచ్చే బెదిరింపులను ఆస్ట్రేలియా ఫెడరల్ ఏజెన్సీలు అత్యంత తీవ్రంగా పరిగణిస్తాయి. ఉన్నత స్థాయి అంతర్జాతీయ ప్రముఖుల పర్యటనల భద్రతలో ఆస్ట్రేలియన్ ఫెడరల్ పోలీస్, రాష్ట్ర పోలీసులు, ప్రత్యేక రక్షణ భద్రతా విభాగాలతో సహా పలు ఏజెన్సీలు పాలుపంచుకుంటాయి. ఇదిలా ఉండగా, ప్రధాని జులై 6 నుంచి 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో పర్యటించనున్నట్టు విదేశీ వ్యవహారాల శాఖ శుక్రవారం ప్రకటించింది. ఆయన పర్యటనలో మొదటి ఇండోనేషియా, ఆ తర్వాత ఆస్ట్రేలియాకు చివరిగా జులై 11న న్యూజిలాండ్‌తో ఆయన ఈ పర్యటనను ముగుస్తుందని పేర్కొంది. మోదీ అధికారిక పర్యటనపై ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ ఆశాభావం వ్యక్తం చేశారు. మెల్‌బోర్న్‌లో జరిగే వార్షిక శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక, మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీకి అల్బనీస్ స్వాగతం పలుకుతారని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. "ప్రపంచంలో నాల్గో అతిపెద్ద, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌కు ఆస్ట్రేలియాకు ఒక కీలకమైన ఆర్థిక భాగస్వామి. మా సంబంధం మా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఆధారపడి ఉంది లోతైన ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల ద్వారా మద్దతు పొందుతోంది" అని ఆ ప్రకటన పేర్కొంది. వాణిజ్యం, రక్షణ, భద్రత, సాంకేతికత రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారం రెండు దేశాలకు ప్రయోజనాలను అందిస్తోందని ఆస్ట్రేలియా ప్రధాని కార్యాలయం తెలిపింది. 2025 నవంబర్‌లో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా అల్బనీస్, మోదీ చివరిసారిగా సమావేశమయ్యారని కూడా పేర్కొంది.

## నా కొడుకుని పోలీసులే చంపేశారు

మరీ దారుణంగా చంపేశారు. చంపేసి కనీసం వాడి శవాన్ని కూడా మాకు దక్కకుండా చేశారు. నాకు వాళ్ల డబ్బులు, ఆస్తులు, భూములు ఏవీ వద్దయ్యా కనీసం నా పిల్లోడి బూడిదైనా (అస్థికలైనా) మాకు ఇవ్వండయ్యా. లేదంటే నేను పెట్రోల్ పోసుకుని చచ్చిపోతా' అంటూ ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. తన కుమారుడి మృతదేహం లేకుండా మాయం చేశారని వాపోయిన ఆమె కనీసం వాడి బూడిదనైనా ఇప్పిస్తే అంత్యక్రియలు చేసుకుంటా అన్నారు. లేదంటే తాను ఆత్మహత్య చేసుకుంటా అన్నారు. తన కుమారుడ్ని దారుణంగా చంపిన వారిలో కొందరిని మాత్రమే అరెస్టు చేశారని, మరి మిగతావారిని అరెస్ట్ చేయరా వారి సంగతి ఏంటని ఆమె ప్రశ్నించారు. సబ్‌కలెక్టర్‌కు ఈ ఘటనకు సంబంధించిన వివరాలన్నీ పూసగుచ్చినట్లు వివరించానని, మళ్లీ విచారణకు పిలుస్తామని అధికారులు చెప్పారని విజయలక్ష్మి పేర్కొన్నారు. ఇదే సమయంలో పోలీసుల తీరుపై ఆమె తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు.

### న్యాయం కోరుతుంటే.. నేరస్తుడు అని ప్రచారం చేస్తున్నారు

రెండు నెలల నుంచి చూస్తుంటే నా కొడుకు గురించి నాకు ఏం ఇవ్వలేదన్నారు. నాకు న్యాయం చేయాలని కోరుతుంటే, మరోవైపు నా కొడుకు సాయికృష్ణ క్రిమినల్ అని ప్రచారం చేయడం సరికాదన్నారు. నా కుమారుడి కంటే సీఐ నాగరాజు, పోలీసులే పెద్ద క్రిమినల్స్, వారు పోలీస్ స్టేషన్లో లాకప్ డెత్ చేసి చంపేయడం నిజం కాదా అంటూ మండిపడ్డారు. నా కొడుకును నాగరాజు తీసుకొచ్చి దారుణంగా హింసించాడు. కాళ్లు, శరీరంలో మేకులు కొట్టి దారుణంగా చంపేశాడు. నా కొడుకు నిజాయితీగా ఉన్నాడనే పోలీసులు తీసుకొచ్చి చంపేశారు. ఈ కేసుతో లింక్ ఉన్న మిగతా పోలీసుల్ని సైతం అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ పైకప్పుపై దొరికిన బూడిద, ఎముకల ముక్కలు తన కుమారుడివేనని నమ్మకం ఏంటని ప్రశ్నించారు. అసలు వీరు గతంలో ఇలాంటి దారుణ హత్యలు ఇంకెన్ని చేసి ఉంటారో ఎవరికి తెలుసంటూ ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా, తమ ఇంటికి వచ్చి బెదిరింపులకు పాల్పడిన వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, తక్షణమే దోషులందరిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

### మరో విధంగా నాగరాజు వెర్షన్

విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ కేసు విచారణ జరుగుతోంది. బాధితుడు సాయికృష్ణ తల్లివిజయలక్ష్మీ, బంధువులు, వైసీపీ నేతలు శనివారం నాడు విచారణకు హాజరయ్యారు. మరోవైపు తనను ఈ లాకప్ డెత్ కేసులో ఇరికిస్తున్నారని సీఐ నాగరాజు ఆరోపిస్తున్నాడు. తప్పు చేసినట్లు ఒప్పుకోవాలని సిట్ తనమీద ఒత్తిడి తీసుకొస్తుందని, కస్టడీ అవసరం లేదని నాగరాజు విచారణాధికారికి లేఖ రాయం తెలిసిందే.

# కీసర పోలీసుల చాకచక్యంతో ఇళ్ల తాళాలు పగులగొట్టే ముఠా అరెస్ట్

**- నిందితుల నుంచి భారీగా నగదు, బంగారం స్వాధీనం: ఏసీపీ చక్రపాణి**



కీసర( ప్రశ్న న్యూస్) కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా ఇళ్ల తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర/నకిలీ ముఠాను కీసర పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఏసీపీ చక్రపాణి వెల్లడించారు.

### తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా...

ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం, నిందితులు కొంతకాలంగా తాళం వేసి ఉన్న ఇళ్లను నిఘా వేసి లక్ష్యంగా చేసుకుంటున్నారు. పగలు, రాత్రి సమయాల్లో రెక్కీ నిర్వహించి, ఎవరూ లేని సమయం చూసి తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడుతున్నారు. బీరువాల్లోని నగదు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను అపహరించి పరారవుతున్నారు.

### సాంకేతిక ఆధారాలతో పక్కా స్కెచ్:

వరుస దొంగతనాలపై ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఘటనా స్థలాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక ఆధారాలను, పాత నేరస్థుల వివరాలను విశ్లేషించారు.

పక్కా సమాచారంతో నిందితుల కదలికలపై నిఘా ఉంచి, వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి చోరీకి గురైన భారీగా నగదు, బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీపీ తెలిపారు.

### పోలీస్ సిబ్బందికి అభినందనలు - ప్రజలకు సూచనలు:

స్వల్ప వ్యవధిలోనే కేసును ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కీసర సీఐ, ఎస్‌ఐలు, మరియు ప్రత్యేక బృంద సిబ్బందిని ఏసీపీ చక్రపాణి ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. "సంతాలు, ఊళ్లకు వెళ్లేటప్పుడు ప్రజలు ఇళ్లకు పటిష్టమైన తాళాలు వేసుకోవాలి. వీలైతే సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలి" అని ఏసీపీ కోరారు.

# 24 గంటల వ్యవధిలోనే సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే

బజార్ హత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామం సమీపంలో వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు వర్షాలతో బురదమయంగా మారి ప్రయాణికులు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి చరవాణిలో సమస్య తెలియజేయడంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అప్రోచ్ రోడ్డు పనులను శనివారం ప్రారంభింపచేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. సమస్య ఉంది అని తెలియజేసిన 24 గంటల వ్యవధిలోనే సమస్యకు పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ

# రంకెలు వేస్తే.. అంకెలు మారుతాయా.?

వాటిని అమలు చేయలేక చేతులెత్తేస్తూ ఇలాంటి కుంటిసాకులను చెబుతున్నారు. ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకునేందుకే ఆనాడు గ్యారంటీ కార్డులు పంచారు. తీరా ఇప్పుడు వాటిని అమలు చేయాల్సి వచ్చేసరికి రోజుకో మాట, పూటకో సాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కోపంతో ఊగిపోయినంత మాత్రాన వాస్తవాలు మారిపోవు. ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ఈ విధమైన రాజకీయ ఎత్తుగడలు వేస్తోందన్నారు హరీశ్ రావు.

# ముంబైని ముంచెత్తిన భారీ వర్షాలు

ముంబై (ప్రశ్న న్యూస్) భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముంబై నగరానికి రెడ్ అలర్ట్ జారీ చేయడంతో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అప్రమత్తమైంది. నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో, విద్యార్థుల భద్రతను పరిగణనలోకి తీసుకుని శనివారం మధ్యాహ్నం నుంచి అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బీఎంసీ విజ్ఞప్తి చేసింది. కాగా, ఈ వారం ప్రారంభం నుంచే ముంబై నగరాన్ని వానలు ముంచెత్తుతున్నాయి. గత 24 గంటల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో గరిష్టంగా 100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ముంబైతో పాటు థానే, పాల్ఘర్, రాయగఢ్ జిల్లాల్లో జులై 4 నుంచి 6 వరకు ఈ రెడ్ అలర్ట్ అమల్లో ఉంటుందని ఐఎండీ స్పష్టం చేసింది. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తూ, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలోనే థానే జిల్లాతో పాటు కల్యాణ్-డోంబివిలి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యాసంస్థలకు కూడా సెలవు ప్రకటించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల ధాటికి ముంబైలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పాటు ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సబర్బన్ లోకల్ రైళ్ల రాకపోకలకు సైతం తీవ్ర అంతరాయం కలిగింది. అంధేరి ఈస్ట్ సబ్‌వే వంటి ప్రాంతాల్లో చేరిన వర్షపు నీటిని తొలగించేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన డీవాటరింగ్ పంపులను ఏర్పాటు చేసి చర్యలు చేపట్టారు.

# జూలై 20 నుండి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ అత్యున్నత చట్టసభ అయిన భారత పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు సమయం ఆసన్నమైంది. ఈ ఏడాది వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం పంపిన సిఫార్సులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. ఉభయ సభలను సమావేశపరిచేందుకు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా సోషల్ మీడియా వేదికగా స్పష్టత ఇచ్చారు. జూలై 20, 2026 నుండి ప్రారంభం కానున్న ఈ ప్రతిష్టాత్మక సమావేశాలు ఆగస్టు 13, 2026 వరకు నిరంతరాయంగా సాగనున్నాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేస్తూ భారత ప్రభుత్వ సిఫార్సుల మేరకు, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభల వర్షాకాల సమావేశాలు-2026 నిర్వహణకు ఆమోదం తెలిపారు. జూలై 20 నుండి ప్రారంభమై ఆగస్టు 13 వరకు ఈ సెషన్స్ కొనసాగుతాయి. జాతీయ ప్రాధాన్యత కలిగిన వివిధ కీలక అంశాలపై, బిల్లులపై చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు, సంప్రదింపులు , నిర్ణయాలు జరగడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. దాదాపు నాలుగు వారాల పాటు సాగే ఈ విడత సమావేశాల్లో మొత్తం 19 సిట్టింగ్స్ ఉండేలా కేంద్రం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సమావేశాల కంటే ముందే జూలై 17న అత్యంత వివాదాస్పదమైన 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ తన నివేదికను సమర్పించనుంది. తీవ్రమైన నేరాల్లో అరెస్ట్ అయి 30 రోజులు జ్యుడీషియల్ కస్టడీలో ఉంటే పీఎం, సీఎంలు పదవుల నుండి ఆటోమేటిక్‌గా తొలగిపోయే క్లాజ్ ఇందులో ఉండటంతో విపక్షాలు దీనిపై రచ్చ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ వర్షాకాల సమావేశాలు మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి, విపక్ష ఇండియా కూటమికి మధ్య తీవ్ర రాజకీయ యుద్ధానికి వేదిక కానున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు ను ఈ సెషన్‌లోనే ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. దీనితో పాటు, గత సమావేశాల్లో తిరస్కరణకు గురైన మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కూడా ప్రభుత్వం రీ-ఇంట్రడ్యూస్ చేసే అవకాశం ఉంది. మరోవైపు, పార్లమెంట్‌లో మారుతున్న రాజకీయ సమీకరణాలు కూడా ఈ సెషన్‌పై ఆసక్తిని పెంచుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ లోని తిరుగుబాటు ఎంపీల విలీనం, శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన ఎంపీల వ్యవహారాలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ సమావేశాల లోపే కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. తమిళనాడులో డీఎంకే-కాంగ్రెస్ మధ్య మారిన సమీకరణాలతో సభలో సీట్ల కేటాయింపులపై కూడా మార్పులు జరగనున్నాయి. దేశ ఆర్థిక ప్రగతి, రక్షణ రంగ సవాళ్లు, అంతర్గత భద్రతతో పాటు ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరపాలని అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షాలు వ్యూహాలు ప్రతివ్యూహాలు సిద్ధం చేసుకుంటుండటంతో రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి.

# పార్టీ పేరు మార్చాలంటూ కవితకు ఈసీ ఆదేశం

### కోర్టుకు వెళ్తా: కవిత

తెలంగాణ రక్షణ సేన పార్టీ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎత్తి చూపిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని కవిత ప్రకటించారు. ఎన్నికల సంఘ ఒత్తిడి చేస్తున్నట్టు ప్రత్యామ్నాయాలు ఇవ్వోమని వెల్లడించారు. తన పార్టీ పేరు విషయంలో కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని అన్నారు. కవిత ప్రకటనతో ఈ వివాదంలో మరో మలుపు తిరిగింది. ఇప్పటికే తన పార్టీ విషయంలో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసి విజయం సాధించిన కవిత, ఇప్పుడు మరోసారి కోర్టు మెట్లు ఎక్కేందుకు సిద్ధమవుతున్నారు.

### టీఆర్ఎస్‌పై మొదటి నుంచి అభ్యంతరాలు

కవిత పార్టీ ఏర్పాటు మొదటి రోజు నుంచి కూడా వివాదాల చుట్టే తిరుగుతోంది. ఏప్రిల్ 25న కవిత తన పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. దీనికి అసోసియేషన్ పేర్కొనడంతోనే ప్రత్యర్థులు అనేక రకాలుగా విమర్శలు చేశారు. టీఆర్ఎస్‌గా పేర్కొన్న ఈ పార్టీకి ఈసీలో గుర్తింపు రాలేదు. తెలంగాణ రక్షణ సేనగా మార్చుకుంటే గుర్తింపు లభిస్తుందన్న సలహా మేరకు రోజుల వ్యవధిలోనే తెలంగాణ రాష్ట్ర సేన కాస్త తెలంగాణ రక్షణ సేనగా మారింది. అయినా దీని సంక్షిప్త రూపం టీఆర్ఎస్ ఉన్నందున ఆమె నుంచి అప్పట్లో పెద్దగా అభ్యంతరాలు రాలేదు.

### పార్టీ ఏర్పాటు నుంచి సమస్యలే

తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జాగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జాగృతి, తెలంగాణ ప్రజా శక్తి పేర్లను కూడా గతంలో కవిత పరిశీలించారు. అయితే ప్రజల్లోకి బాగా వెళ్లిన టీఆర్ఎస్ పేరుకి కలిసి వచ్చేలా తెలంగాణ రక్షణ సేనను ఫైనల్ చేసుకున్నారు. అయితే ఇప్పుడు దాన్ని పూర్తి స్థాయి రాజకీయ పార్టీగా రిజిస్టర్ చేయడానికి ఈసీ నుంచి అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఇలా పార్టీలు రిజిస్ట్రేషన్ చేసే ముందు దరఖాస్తుదారు తరఫున పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుంది. వాటి ఆధారంగా ఎవరైనా అభ్యంతరాలు చెబితే ఎన్నికల సంఘం పరిశీలించి పార్టీ ఏర్పాటు చేయబోయే వారి నుంచి క్లారిఫికేషన్ అడుగుతుంది. అయితే మొదటి నుంచి వివాదంగా మారిన టీఆర్ఎస్ కలిసి వచ్చేలా ఏర్పాటు చేసిన పార్టీలపైనే అభ్యంతరాలు వస్తున్నాయి. అందుకే మరో మూడు ప్రత్యామ్నాయాలు చెప్పాలని ఈసీ సూచించింది. ఇప్పటికే తండ్రిని ఎదురించి పార్టీ పెడుతున్న కవిత వైపు నిలబడేందుకు పెద్ద నేతలు ఎవరూ ముందుకు రావడం లేదు. ఇప్పుడు తెలంగాణ ప్రజలకు బాగా పరిచయం అయిన టీఆర్ఎస్ పార్టీగా ప్రజల్లోకి వెళ్దామనే ప్లాన్‌కి ఈసీ చెక్ పెట్టేలా ఉంది. దీంతో ఆమె అనుచరుల్లో ఆందోళన మొదలైంది. ఆమె మాత్రం న్యాయపోరాటం చేస్తామని, విజయం సాధిస్తామని ధీమాతో ఉన్నారు.

## రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ అప్పుల కుప్పగా మార్చాయి

ఆరోపించారు. కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజాహిత పథకాలపై కోర్టులకెళ్లడం ఏంటని ప్రశ్నించిన ఆయన వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా ఉపాధి కల్పించి శాశ్వత సంపదను సృష్టిస్తుంటే దానిపై కూడా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీకి దక్కుతున్న ఆదరణను తట్టుకోలేకనే ప్రతిపక్షాలు ఈర్ష్యతో ఇటువంటి దిగజారుడు చర్యలకు పాల్పడుతున్నాయని, కానీ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు.

# నన్ను అడ్డుకోవాలంటే.. నన్ను చంపాల్సిందే

వారికి నేను చెప్పేది ఒకటే మేము ఆ కార్యాలయాన్ని అద్దెకు తీసుకున్నాం అక్టోబర్ 2027 వరకు దానిని మాకు లీజుకు ఇచ్చారు ఒక వ్యక్తి పార్టీని వీడొచ్చు, కానీ సంస్థ ఉనికిలో లేకుండా పోదు. అది పార్టీ ఆస్తి. నేను కూడా దానిని అంత సులభంగా స్వాధీనం చేసుకోలేను 'మా, మతి, మనుష్ (తల్లి, భూమి, ప్రజలు)' అనే ఆస్తిని ఎవరూ బలవంతంగా లాక్కోలేరు" అని ఆమె అన్నారు. తమ పార్టీ సిద్ధాంతం అధికార పార్టీకి పూర్తిగా వ్యతిరేకమని మాజీ ముఖ్యమంత్రి అన్నారు. "ఆ గుర్తును ఇచ్చింది నేనే 2026 ఎన్నికలలో మీ నామినేషన్లపై సంతకం చేసింది నేనే ఎన్నికలు ముగిసిన రెండు నెలల్లో మీరు ఎలా ద్రోహులుగా మారారు? దేనికైనా ఓ హద్దు ఉండాలి మీరు ఇప్పుడు బీజేపీతో ఉన్నారు ఇది ఎల్లకాలం సాగదు ఎందుకంటే తృణమూల్ సిద్ధాంతం బీజేపీ వ్యతిరేకం" అని ఆమె అన్నారు. ఇక, చంద్రిమా రాజీనామా నేపథ్యంలో టీఎంసీ జాతీయ, రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను తానే స్వయంగా స్వీకరించినట్టు దీదీ ప్రకటించారు. అంతేకాదు, తన నివాసమే టీఎంసీ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తుందని తెలిపారు.

# కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

## ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష



తిరుపతి(ప్రశ్న న్యూస్) కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తిరుమల చేరుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.దర్శనం అనంతరం ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ, శ్రీవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించానన్నారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతి, సుభిక్షం నెలకొని ప్రజల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించి తిరుమల ఆలయ పరిసరాల్లో కొద్దిసేపు గడిపారు.

# 322 మంది పేద రైతులకు డీకేటీ పట్టాలు పంపిణీ చేసిన: సీఎం చంద్రబాబు

## ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారమే లక్ష్యం



కుప్పం(ప్రశ్న న్యూస్) ఆరు దశాబ్దాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న కంగుంది గ్రామ భూ సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. కుప్పం నియోజకవర్గంలోని కంగుందిలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 322 మంది లబ్ధిదారులకు 460.19 ఎకరాల భూమికి సంబంధించిన డీకేటీ పట్టాలను పంపిణీ చేశారు.

### పట్టాల పంపిణీకి గుర్తుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 61 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను సమగ్ర భూ రికార్డుల పరిశీలన, అన్ని కోణాల్లో అధ్యయనం చేసిన అనంతరం పరిష్కరించామని తెలిపారు. అడవి పోరంబోకు భూమిని అసైన్డ్ వేస్ట్ డ్రై భూమిగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తీసుకుని రైతులకు హక్కు పత్రాలు అందించామని చెప్పారు.

### సామాజిక న్యాయానికి నిదర్శనం

322 మంది రైతులకు భూములపై చట్టబద్ధమైన హక్కులు కల్పించడం ప్రభుత్వానికి ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయానికి ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు. కంగుంది కోట సాక్షిగా రైతులకు పట్టాలు అందించడం సంతృప్తినిచ్చిందన్నారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అనేక భూ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఇటీవల శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారంతో ప్రభుత్వ భూములను రక్షించడంతో పాటు రైతులకు న్యాయం చేశామని, వట్టిచెరుకూరు గ్రామంలో వందల ఏళ్ల నాటి వివాదాన్నీ పరిష్కరించామని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- మూడపల్లిలో రూ.200 కోట్ల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన




చందుర్తి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,చందుర్తి మండలం, మూడపల్లి గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 2,600 మంది విద్యార్థులకు అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయం 18 నెలల్లో పూర్తవుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన క్యాంపస్ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

# క్రిశాంకు కు హెచ్చరిక జారీ చేసిన భానుక

**ఆ భవనం జోలికి వస్తే రాజకీయ సమాధే:భానుక మల్లికార్జున్**
**అవగాహన రాహిత్యానికి కేరాఫ్ అడ్రస్ గా క్రిశాంక్**
**"లా" చదివినా లక్షణాలు ఏవీ,రెండు నెలల ఇన్చార్జి పదవికే**
**తల తోక లేని వ్యవహారాలు చేస్తున్న క్రిశాంక్**
**ప్రజా క్షేత్రంలో ఢీ కొనే దమ్ముందా,అర్హతపై మాట్లాడే నైతికత నీకుందా**
**వ్యక్తి గత విషయాల్లో కి వస్తేతామేందో చూపిస్తామని**
**హెచ్చరిక జారీ చేసిన భానుక మల్లికార్జున్**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలిగా కొనసాగుతున్న భానుక నర్మద మల్లికార్జున్ రత్నా సొసైటీ లోని అక్రమ లేఔట్ లో భవన నిర్మాణాలు కలిగి ఉన్నారని, కంటోన్మెంట్ చట్టం ప్రకారం వారు ఆ పదవికి అనర్హులని ఆరోపించిన బిఆర్ఎస్ నేత సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిషాంక్ పై కంటోన్మెంట్ భాజపా నాయకుడు భానుక మల్లికార్జున్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఆ లేఔట్ కు సంబంధించిన అంశం న్యాయస్థానం పరిధిలో ఉందని ఆ విషయంపై క్రిషాంక్ మాట్లాడటం పై అభ్యంతరం వ్యక్తం చేశారు.తమపై అసత్య ఆరోపణలు చేసిన కృశాంకపై పరువు నష్టం దావా కేసు వేస్తామని ఆయన అన్నారు.ఈ అంశానికి సంబంధించి పూర్తి అవగాహన లేకుండా ఆయన మాట్లాడుతున్నారని,ఇటీవల భాజపా లో బహిష్కృతుడైన ఓ నేత ఇచ్చిన ఆదేశాలను శిరసావహిస్తూ బి.అర్.ఎస్ నేత కృషాంక్ మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.బోర్డు నామినేటెడ్ సభ్యురాలిగా నర్మద అనర్హురాలని మాట్లాడడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం తమ కుటుంబం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల సేవ చేస్తున్న క్రమంలో తమపై వ్యక్తిగతంగా కక్షగట్టే పద్ధతి సరి కాదని అన్నారు.కృశాంక్ పూర్తిస్థాయిలో రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని,బి.అర్.ఎస్ సోషల్ మీడియా జీతగాడిలా ఆయన మాట్లాడుతున్నారని మండిపడ్డారు.నామినేటెడ్ సభ్యురాలుగా ఉన్న నర్మదా రాజీనామా చేస్తే ఎన్నికలు ఎలా వస్తాయో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. కంటోన్మెంట్ వ్యవస్థ,రాజకీయాల గురించి ముందస్తుగా తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు.

### నా రాజకీయ వయస్సాంతా లేదు నీ వయస్సు :భానుక మల్లికార్జున్

1986 న తన రాజకీయ అరంగేట్రం చేశానని,అలాగే తన సతీమణి కూడా పెళ్లికి ముందు నుంచి వారి కుటుంబం రాజకీయాల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు.తాను,తన అత్తింటి వారు రాజకీయ నేపథ్యం కల్గిన వ్యక్తులమన్నారు.అదిగాక కొన్ని దశాబ్దాల నుంచి ప్రజా జీవితంలో ఉంటూ వారికి సేవలందిస్తున్నాం. కరోన సమయంలో క్షేత్ర స్థాయిలో కరోన మహమ్మారి నుంచి నా కుటుంబం లాంటి ఈ కంటోన్మెంట్ ప్రజలను పిల్లల్లా చూసుకుంది భానుకనర్మదా కుటుంబం.ప్రజా క్షేత్రంలో అన్నింటినీ ఎదుర్కొనే శక్తి మాకు ఆ భగవంతుడు పుష్కలంగా ప్రసాదించారు.మాట్లాడే వారికి అర్హత చదువు ఉంటే సరిపోదు సంస్కారం కూడా ఉండాలి.
మహిళలను కించపరచడం

### అంటే పాతాళానికి దిగ జారడమే:భానుక మల్లికార్జున్..

విద్యావంతులు, తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్.పాపంఇన్ని అర్హతలు ఉన్న సంస్కారం లేకపోవడం నిజంగా సిగ్గు చేటు.ఓ మహిళను ఏవిధంగా గౌరవించాలనే విషయం తెలియని వ్యక్తులు సమాజంలో ఉన్నారంటే ఇంతకన్నా దరిద్రం ఎం ఉంది. భానుక నర్మాద తన చిన్న వయస్సులోనే తెలుగులో మంచి ప్రావీణ్యం కల్గి ఉంది.అప్పట్లో ఆంగ్లంలో కాస్త పట్టు లేకపోయినా,మాతృభాషలో గట్టి పట్టు సాధించడమే కాకుండా,ప్రస్తుతం సమాజంలో రాజకీయంలో గౌరవప్రదమైన హోదాలో ప్రజలకు సేవలు అందిస్తున్నారు.మహిళలను కించపరచడం మన్నె క్రిశాంక్ కు సరికాదు,ఇదే విధంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో మహిళా లోకంతో పాటు మా పిల్లలు పిల్లలతో గట్టిగా బుద్ధి చెబుతామని భాజపా సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్ పేర్కొన్నారు.

### కంటోన్మెంట్ లో అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన వారి అరణ్యరోధన..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న పూణాప్రధాన కార్యాలయం అనుమతులతో ఉన్న లే అవుట్లు నూటికి డెబ్బై శాతం కల్గి ఉన్నాయని,మిగిలినవి అప్రోర్లో కానీ లే అవుట్లు కోకొల్లలుగా బోర్డు పరిధిలో ఉన్నాయని బిజెపి సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్ విలేకరుల సమావేశంలో తెలిపారు.అదిగాక సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న సామాన్యులు కంటోన్మెంట్ :"2006" చట్టం పై అవగాహన లేకపోవడమే కారణమని,ఇదే పరిస్థితి స్వయంగా తనకు 2008లోరత్న సొసైటీలో 490 గజాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లుఅదే స్థలంలో 245 గజాల స్థలంలో కంటోన్మెంట్ బోర్డు అనుమతులు కోసం అప్లై చేస్తే అధికారులు తిరస్కరించారని చేసేది ఏమీ లేక ఆ స్థలంలో ఇల్లు నిర్మించడంతో 2011 లో సిబిఐ బోర్డు అనుమతులు లేకుండాలి19లిమంది నిర్మాణం చేసిన వారికి నోటీసులు జారీచేసింది.అనంతరం లి2013లిలో రత్న సొసైటీలో ఉన్న తన ఫ్లాట్ పై క్లీన్ చిట్ ఇచ్చింది సిబిఐ.తర్వాతా పూణేలో రెగ్యులైజేషన్ కోసం అప్లై చేస్తే ఎఫ్ఎస్ఐ మ్యాచ్ అవడం లేదనడంతో తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ఈ నేపథ్యంలో కోర్టులో ఉన్న అంశం పై బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ మాట్లాడడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.నా వ్యక్తగత ఆస్తి పై ఇబ్బందులు సృష్టించినందుకు లిపరువూ నష్టం దావాలివేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో మల్లికార్జున్ వెల్లడించారు.

### ఎంపీ ఈటల రాజేందర్ సహాయంతో త్వరలో విముక్తి..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన ఇళ్లు రెగ్యులరైజేషన్ చేయాలని,జిహెచ్ఎంసి పరిధిలో బిఆర్ఎస్, బిపిఎస్ పద్దతిలో చేస్తే బోర్డుకు సుమారు లి500లికోట్లు రూపాయలు ఖజానాకు జమ అవుతాయని, ఇదే విషయం త్వరలో
రక్షణ మంత్రిత్వ శాఖ తో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తారని ఆయన అన్నారు.ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే ఎంపీ ఈటల ఉండడం మా అదృష్టమని భానుక మల్లికార్జున్ కొనియాడారు.

# ఆశకి హద్దు లేదు, ఆలోచనకు సమయం లేదు.



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మెట్రో పాలిటిన్ సిటిల్లో చదువుకున్న మేధావులు కోకొల్లలుగా దర్శనమిస్తుంటారు.కానీఈ ఆధునిక లోకంలో తనదాక వచ్చే వరకు నొప్పి తెలియదు. మహనగరాలల్లోఆర్థిక నేరస్థులు కొల్లకొడుతున్న స్టైల్ సెపరేట్. నిత్యం పత్రికల్లో, మాంధ్యామాల్లో ఆర్థిక నేరాలపై వస్తున్న కథనాలు ప్రజలు చూస్తున్నప్పటికి వారిలో చైతన్యం రావడం లేదు.దేశంలో ఎక్కడో ఒక చోటనే కాదు మనమధ్యనేజరుగుతున్న సంఘటనలేఉదాహరణలు.అయిన కూడా జాగ్రత్తలు వహించ కుండా పూర్తిగా నష్టపోయిన తర్వాత పోలీసులను ఆశ్రయించడం పరిపాటైపోయింది.ఈ నేపథ్యంలో నిన్న జరిగిన సంఘటన ఓ ఉదాహరణ :?అధిక వడ్డీ ఆశ చూపి కోట్లలో ముంచేసాడు:'కిసాన్ పరివార్'భూపాల్ నాయక్ ఘరానా మోసం! ?అధిక వడ్డీలు ఇస్తామంటూ నమ్మబలికి,అమాయక ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన 'కిసాన్ పరివార్'సంస్థల నిర్వాహకుడు భూపాల్ నాయక్ ఉదంతం వెలుగులోకి వచ్చింది.కిసాన్ పరివార్,కిసాన్ పరివార్ లిమిటెడ్,కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్,షేర్స్ బజార్ పేరిట కంపెనీలను స్థాపించిన భూపాల్ నాయక్, పెట్టుబడిదారులను భారీగా ఆకర్షించి చివరకు బోర్డు తిప్పేశాడు.

### - శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్

- ఈ భారీ కుంభకోణానికి సంబంధించి గుజరాత్ పోలీసులు



గతంలోనే భూపాల్ నాయక్‌పై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. కాగా,పది రోజుల క్రితం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్న శంషాబాద్ పోలీసులు,తదుపరి విచారణ నిమిత్తం అతడిని గుజరాత్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం నిందితుడిని గుజరాత్ నుండి హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు సమాచారం.

### - సైబరాబాద్ సీపీ ఆఫీస్ మెట్లెక్కిన బాధితులు

- తమకు జరిగిన అన్యాయంపై బాధితులు శనివారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.2022 నుంచి తాము ఈ సంస్థలో పెట్టుబడులు పెడుతున్నామని, ప్రారంభంలో ఏడాది పాటు సక్రమంగానే వడ్డీలు చెల్లించి, ఆ తర్వాత నమ్మించి ముంచేశారని మీడియా ముందు బాధితులు ఆవేదన వ్యక్తం




చేశారు.ఈ ఘోరం పై స్పందించిన పోలీసులు, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

### - దేశవ్యాప్తంగా 6,000 మంది బాధితులులి

- ఈ కుంభకోణంలో దేశవ్యాప్తంగా సుమారు 6,000 మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది.కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు 1,200 మంది వరకు మోసపోయారు.
మధ్యతరగతి ప్రజలే లక్ష్యంగా ఈ మోసం సాగింది.

### - బాధిత మహిళ ఆవేదన:

"నా కూతురి పెళ్లి కోసం దాచుకున్న డబ్బులన్నీ ఎక్కువ వడ్డీ వస్తుందనే ఆశతో ఇందులో పెట్టుబడి పెట్టాను.తీరా వీళ్లు బోర్డు తిప్పేయడంతో వేరే దారి లేక అప్పులు చేసి కూతురి పెళ్లి చేయాల్సి వచ్చింది. మాలాంటి మధ్యతరగతి వాళ్లంతా రోడ్డున పడ్డారు. ప్రభుత్వమే చొరవ తీసుకుని మాకు న్యాయం చేయాలి."కంపెనీల పేరిట వేల కోట్లు వసూలు చేసిన ఈ భారీ స్కామ్‌పై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.భూపాల్ నాయక్ నుంచి నష్టపోయిన మా డబ్బులు తిరిగి ఇప్పించాలని బాధితులు అధికారులను కోరారు.

# ఐఏఎస్, ఐపీఎస్ కలలు కల్లోలమయ్యాయా.?

**చదువు వదిలి గరిటె పట్టిన గిరిజన విద్యార్థులు**
**ములుగు హాస్టల్లో దారుణం, నిద్రపోతున్న ఉన్నత అధికారులు**
**బాల కార్మిక చట్టం ఉల్లంఘన, రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులతో వంటపని**
**సంరక్షకుడే దోషిగా, సన్మానం కోసం పిల్లలను బలిపెట్టిన ఇంచార్జ్ ఆర్సి ఓ**
**కోట్ల నిధుల గిరిజన విద్యపై మచ్చ, చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల ఆగ్రహం**

ములుగు(ప్రశ్న న్యూస్)గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ రెసిడెన్షియల్ హాస్టల్‌లోనే దారుణమైన ఘటన చోటుచేసుకుంది. చదువుతో అధికారులుగా ఎదగాలని కలలు కంటున్న గిరిజన పిల్లల చేతికి పుస్తకాలకు బదులు గరిటె అందించారు ములుగు జిల్లా సంక్షేమ రెసిడెన్షియల్ ఇంచార్జ్ ఆర్ సి ఓ.

### సన్మానం పేరుతో విద్యార్థులతో వంటపని

ఇంచార్జ్ ఆర్ సి ఓ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ తీసుకున్న వివాదాస్పద నిర్ణయం ఇప్పుడు సంచలనం రేపుతోంది. రిటైర్డ్ ఆర్ సి ఓ సన్మాన కార్యక్రమం కోసం బయట నుండి వంటవారిని నియమించకుండా, స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులనే వంట పనులకు వినియోగించారు. కూరగాయలు తరగడం మొదలు, వంట వండడం, చివరకు అతిథులకు వడ్డన వరకు అన్ని పనులు పిల్లల చేతుల మీదుగానే చేయించారు.

### కీలక సమయంలో తరగతులు మాన్పించుడు

ఇది జరిగింది విద్యార్థులకు స్కూల్స్ ఓపెన్ అయిన కొద్ది రోజుల్లోనే కీలకమైన సమయం. చదువుకోవాల్సిన గంటల్లో వారిని బలవంతంగా తరగతి గదుల నుండి బయటకు తీసుకొచ్చి వంటశాలకు పంపడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది.

### చట్టాల ఉల్లంఘనేనా.?

ఈ ఘటన స్పష్టంగా 2006 బాల కార్మిక నిషేధ చట్టానికి, అలాగే విద్యా హక్కు చట్టం – ఆర్టీఈ కి విరుద్ధమని విద్యావేత్తలు చెబుతున్నారు. చట్టం ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలతో ఏ రకమైన శ్రమ పనులు చేయించడం కూడా నేరం కిందకు వస్తుంది.



### కలలు చిదిమేసిన తీరు.

గిరిజన సంక్షేమ హాస్టల్ అంటే ఐఏఎస్, ఐపీఎస్ డాక్టర్లు ఇంజనీర్ వంటి ఉన్నత అధికారులను తయారు చేసే ప్రయోగశాల. కానీ ఇక్కడ పిల్లల కలను చిదిమేసి, వారిని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పిల్లలకు రక్షకుడిగా, మార్గదర్శకుడిగా ఉండాల్సిన ఇంచార్జ్ ఆర్ సి ఓ ప్రిన్సిపాలే వారిని శ్రమదోపిడీకి గురిచేయడం గమనార్హం.



### అధికారులపై చర్యలకు డిమాండ్

ఈ సంఘటనపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బాధ్యులైన ఇంచార్జ్ ఆర్ సి ఓ రాజు నాయక్ ప్రిన్సిపాల్ ఝాన్సీ పై వెంటనే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న గిరిజన విద్యలో ఇలాంటి నిర్వాకాలు జరుగుతుంటే, ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# మేడ్చల్ కాంగ్రెస్‌కు కొత్త జోష్

## నూతన డివిజన్ అధ్యక్షులకు ఘన సన్మానం

## -ఐక్యతతో పార్టీ బలోపేతమే లక్ష్యం



మేడ్చల్(ప్రశ్న న్యూస్) మేడ్చల్ కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చే దిశగా నూతనంగా నియమితులైన డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా పార్టీ సీనియర్ నాయకులను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్లను మేడ్చల్-కిష్టాపూర్-పూడూర్ నూతన డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సహకారంతో, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ అధ్యక్షుల నియామకాల్లో భాగంగా ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా మలిపెద్ది సుధీర్ రెడ్డి, తోటకూర అజయ్ యాదవ్‌లు నూతన అధ్యక్షులను శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షులు హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో 297వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, 298వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్, మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు తొంట యాదయ్య, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, ఉదండపురం సత్యనారాయణ, పెగుడ శ్యాంరావ్, సద్ది ప్రకాష్ రెడ్డి, పానుగంటి మహేష్ కుమార్, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లవంగు రాకేష్ వంజరి, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గజ్వేల్ కోర్టును సందర్శించిన సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) సిద్ధిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సుదర్శన్ శనివారం గజ్వేల్ కోర్టును సందర్శించి కోర్టు కార్యకలాపాలను పరిశీలించారు. న్యాయసేవలు ప్రజలకు మరింత సమర్థవంతంగా అందేలా కోర్టు పరిపాలన, మౌలిక వసతులు, కేసుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. స్వాతి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సి. మన్వీర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తికి స్వాగతం పలికి కోర్టు కార్యకలాపాలపై వివరాలు తెలియజేశారు.అనంతరం గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. కిరణ్ సాగర్ రావు, ఉపాధ్యక్షుడు నరేష్ చారి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కాళీ ప్రసాద్, వి. శ్రీనివాస్, వనం భాస్కర్తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పర్యటన సందర్భంగా కోర్టు ఆవరణలో ఆత్మీయ వాతావరణం నెలకొనగా, న్యాయవాదులు ఆయనను ఘనంగా స్వాగతించారు.

# తల్లా కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ జిల్లా ఇంచార్జి మజీద్ పరామర్శ - ప్రగాఢ సంతాపం



వీర్నపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డీఎఫ్‌వో తల్లా లక్ష్మీరాజం, తల్లా విజయ్ ప్రకాష్‌ల మాతృమూర్తి ఇటీవల కన్నుమూయగా, తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి మజీద్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
మృతురాలికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల టీఆర్ఎస్ పార్టీ నాయకులు కదిరే భాస్కర్, సయ్యద్ జావిద్, అశోక్, మార్వాడి దేవరాజ్, బైరి రాజేష్, సయ్యద్ రఫీక్, సిద్ధు, హాజీ బాబా, మదన్ లాల్, శ్రీహరి, మండేపల్లి రవి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# చందుర్తిలో విషాదం..

## నీటి సంపులో పడి రెండేళ్ల చిన్నారి మృతి



చందుర్తి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, రామన్నపేట గ్రామంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తిప్పని జలంధర్--శిరీష దంపతుల రెండేళ్ల కుమార్తె విశ్వైక ఇంటి ముందు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందింది. వ్యవసాయ పనుల నుంచి వచ్చిన అనంతరం ఈ ఘటన చోటుచేసుకుంది. తండ్రి వెంటనే చిన్నారిని బయటకు తీసినా అప్పటికే ప్రాణాలు కోల్పోయింది. కళ్ల ముందే కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ సుధీర్ రామనాథ్

## పారదర్శకతతో కూడిన ప్రజా సేవే లక్ష్యమని సూచన



ములుగు ప్రశ్న ( న్యూస్)ప్రజలకు మర్యాదపూర్వకంగా, పారదర్శకంగా పోలీస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ శనివారం ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, కేసు ఫైళ్లు, సిబ్బంది విధులపై క్షుణ్ణంగా సమీక్షించిన ఎస్పీ పలు కీలక సూచనలు జారీ చేశారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ శనివారం ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ తనిఖీలో ఆయనకు ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ బట్ తోడుగా ఉన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోకి ప్రవేశించిన ఎస్పీ ముందుగా రిసెప్షన్ కౌంటర్‌ను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని వివిధ విభాగాలను ఒకటొకటిగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వివిధ కేసులకు సంబంధించిన రికార్డులు, సీసీటీఎన్ఎస్ అప్డేషన్ స్థితి, కేసు ఫైళ్ల క్రమబద్ధతను పరిశీలించారు. నేరాలలో స్వాధీనం చేసుకున్న వాహనాలు మరియు నిరుపయోగంగా ఉన్న వాహనాల పార్కింగ్ స్థలం, సిబ్బంది నివాస గృహాలు, స్టోర్ రూమ్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ గది తదితర ప్రాంతాలను ఎస్పీ స్వయంగా తనిఖీ చేసి పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు.

**అధికారులకు సూచనలు..**

తనిఖీ అనంతరం సీఐ సూర్యప్రకాశ్ ఎస్సై మహేష్‌తో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక ఆదేశాలు ఇచ్చారు.

**రికార్డుల నిర్వహణ..**

అన్ని కేసుల ఫైళ్లను క్రమబద్ధంగా, అందుబాటులో ఉండేలా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ భద్రంగా ఉంచాలని ఆదేశించారు.

**ప్రజా సేవ..**

స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓర్పుగా విని, చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పారదర్శకత & క్రమశిక్షణ..**

పోలీస్ స్టేషన్ మొత్తం పనితీరులో పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. స్టేషన్ పరిశుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ప్రజల విశ్వాసాన్ని పెంచే విధంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సుధీర్ రామనాథ్ అధికారులకు సూచించారు.

# ఆశుభ్రతకు అడ్డాగా కమేళాలు

## కాంట్రాక్టర్ రాజ్యం ఎప్పుడు ముగుస్తుంది.?

## ప్రజలపై సిబ్బంది ఓవరాక్షన్





కాచిగూడ (ప్రశ్న న్యూస్)నగర ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన కేంద్రాలే నిర్లక్ష్యానికి నిలయాలుగా మారితే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉంటుందో కాచిగూడ కమేళా పరిస్థితి చూస్తే అర్థమవుతోంది. కమేళా ప్రాంగణమంతా చెత్తాచెదారం, అత్యంత అధ్వానంగా దుర్వాసన తో నిండిపోవడం, పారిశుద్ధ్య ప్రమాణాలు పూర్తిగా గాలికొదిలేయడం, కాంట్రాక్టర్ వ్యవస్థ పేరుతో కార్మికుల నుంచి అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. శనివారం కమేళాను సందర్శించిన ఎంబీటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అంజాదుల్లా ఖాన్ అక్కడి పరిస్థితులను పరిశీలించి ఘాటుగా స్పందించారు. చిన్నపాటి హోటళ్లలో పరిశుభ్రత లోపిస్తే వెంటనే చర్యలు తీసుకునే జిహెచ్ఎంసీ అధికారులు, ప్రజారోగ్యానికి అత్యంత కీలకమైన కమేళాలో నెలకొన్న దారుణ పరిస్థితులను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారులు చర్యలు తీసుకోకుండా నిద్రపోతున్నారా. లేక లంచాలు తీసుకొని మౌనంగా ఉన్నారా.? అంటూ విమర్శించారు. కాంట్రాక్టర్ వ్యవస్థ కార్మికులపై అదనపు భారం మోపుతోందని, సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో సమస్యలు మరింత పెరుగుతున్నాయని విమర్శించారు. కమేళాలో పారిశుద్ధ్యం, పారదర్శకత, కార్మికుల సంక్షేమం పూర్తిగా ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో కాంట్రాక్ట్ విధానాన్ని వెంటనే రద్దు చేసి జిహెచ్ఎంసీ నేరుగా నిర్వహణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే కమేళాలు అవినీతి, అక్రమాలు, అపరిశుభ్రతకు కేంద్రాలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులు ఇకనైనా మౌనం వీడి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన డిమాండ్ చేశారు.

# 75 శాతం సబ్సిడీతో మత్స్య పరికరాల పంపిణీ చేసిన: ఎమ్మెల్యే గౌతు శిరీష

## గిరిజన మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



పలాస(ప్రశ్న న్యూస్) గిరిజన మత్స్యకారుల జీవనోపాధిని మరింత బలోపేతం చేసి వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.
పలాస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద శనివారం ఐటీడీఏ సీతంపేట, శ్రీకాకుళం మత్స్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్‌సీఏ టు టీఎస్ఎస్ (2020--21) పథకం కింద గిరిజన మత్స్యకారులకు మత్స్య పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష లబ్ధిదారులకు 75 శాతం సబ్సిడీపై ఏడు మోపెడ్లకు అనుసంధానించిన ఐస్‌బాక్స్‌లు, ఐదు చేపల వలలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆధునిక మత్స్య పరికరాల వినియోగంతో చేపల నిల్వ, రవాణా సులభతరం కావడంతో పాటు మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడి వారి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. గిరిజన కుటుంబాలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మత్స్యకారుల సంక్షేమం, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఎఫ్‌డీవో, మత్స్యశాఖ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరికట్ల విఠల్, భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, తమరియా భాస్కర్, ముంజేటి చంద్రశేఖర్, సవర సోమేశ్వరరావు, ప్రభుదాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆ నలుగురు ట్రస్ట్ 8వ వార్షికోత్సవంలో రక్తదానం చేసిన: ఎమ్మెల్యే గౌతు శిరీష

## రక్తదానం మహాదానం.. ప్రతి యువకుడు ముందుకు రావాలి'



పలాస(ప్రశ్న న్యూస్)రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదని, ప్రతి యువకుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు. ఆ నలుగురు ట్రస్ట్ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పలాసలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరంలో ఆమె పాల్గొని స్వయంగా రక్తదానం చేశారు.పలాస కాజు లేబర్ అండ్ రైస్ మిల్లర్స్ లేబర్ యూనియన్ కార్యాలయంలో ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గౌతు శిరీష, ట్రస్ట్ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ఎనిమిది సంవత్సరాలుగా అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతలను సమకూరుస్తూ వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఆ నలుగురు ట్రస్ట్ సేవలు అభినందనీయమని అన్నారు. "రక్తదానం మహాదానం" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడంతో పాటు మరో నలుగురిని కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.ట్రస్ట్ వ్యవస్థాపకుడు పిచ్చుక పాపారావు, కోశాధికారి సానా ఈశ్వరరావు మాట్లాడుతూ, గత ఎనిమిది సంవత్సరాల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో 35 వేల మందికి పైగా రక్తదాతలను సమకూర్చామని, అలాగే 280 మందికి ప్రజా అంబులెన్స్ సేవలను అందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏపీటీపీసి చైర్మన్ వజ్జ బాబురావు, బీసీసీఎల్ అధ్యక్షుడు లోడగల కామేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పీరికట్ల విఠల్, పలాస కాజు అసోసియేషన్ అధ్యక్షుడు మల్ల శ్రీను, గాలి కృష్ణారావు, లేబర్ యూనియన్ అధ్యక్షుడు సప్ప నవీన్, కూటమి నాయకులు, ట్రస్ట్ సభ్యులు, ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సాయి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ నాయీ బ్రాహ్మణ సంఘానికి నూతన కమిటీ

## - సేవల ధరల పెంపునకు కమిటీ ఆమోదం

## - నూతన అధ్యక్షులు : సముద్రాల శ్రీనివాస్



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నాయీ బ్రాహ్మణ ఓనర్స్,వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సూత్రం శ్రీనివాస్, ఇన్నారం రమేష్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా కొత్వాల నర్సింహులు, కోశాధికారిగా వెలిశాల శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు.సలహాదారులుగా సూత్రం రమేష్, కళ్యాణం లక్ష్మణ్, గంగిపల్లి రవి, వెల్దిరాజు, సారం పెల్లి సంతోష్లను ఎంపిక చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పెరుగుతున్న నిర్వహణ ఖర్చుల దృష్ట్యా హెయిర్ కటింగ్, షేవింగ్ తదితర సేవల ధరలను సవరించాలని నిర్ణయించారు. సభ్యుల సంక్షేమం, వృత్తి అభివృద్ధితో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సంఘం కృషి చేస్తుందని నూతన అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ తెలిపారు.

# దయాళ రవీందర్ గౌడ్ విజయగాథకు ఆత్మీయ వేడుక

- క్యారమ్‌లో భీంగల్ సత్తా.. రెండు దశాబ్దాల విజయగాథ
- మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించడం హర్షణీయం
- కౌన్సిలర్ : నీలం రవి



భీంగల్ (ప్రశ్న న్యూస్) ప్రపంచ క్యారమ్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచిన భీంగల్ కు చెందిన క్యారమ్ క్రీడాకారుడు దయాళ రవీందర్ గౌడ్ సాధించిన విజయానికి 20 ఏళ్లు పూర్తైన సందర్భంగా భీంగల్ క్యారమ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ తాహేర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆనాటి విజయాన్ని క్రీడాకారులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నీలం రవి మాట్లాడుతూ భీంగల్ నుంచి ఇప్పటివరకు 9 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని, అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటిన క్రీడాకారులు ప్రాంతానికి గుర్తింపు తీసుకువచ్చారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో సతీష్ ఎంపీడీఓ (తుఫ్రాన్), రాజేందర్, వెంకటనర్సయ్య, శివానంద్ రెడ్డి, శ్యామ్, రహీం హునాని, సురేందర్, మోహన్, ఇక్రామ్, ఇబ్రహీం, లక్ష్మణ్‌తో పాటు క్యారమ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## దయాళ రవీందర్ గౌడ్ విజయగాథకు ఆత్మీయ వేడుక

- క్యారమ్‌లో భీంగల్ సత్తా.. రెండు దశాబ్దాల విజయగాథ
9మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో
రాణించడం హర్షణీయం
- కౌన్సిలర్ : నీలం రవి



భీంగల్ (ప్రశ్న న్యూస్) ప్రపంచ క్యారమ్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచిన భీంగల్ కు చెందిన క్యారమ్ క్రీడాకారుడు దయాళ రవీందర్ గౌడ్ సాధించిన విజయానికి 20 ఏళ్లు పూర్తైన సందర్భంగా భీంగల్ క్యారమ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ తాహేర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆనాటి విజయాన్ని క్రీడాకారులు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నీలం రవి మాట్లాడుతూ భీంగల్ నుంచి ఇప్పటివరకు 9 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని, అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చాటిన క్రీడాకారులు ప్రాంతానికి గుర్తింపు తీసుకువచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ ఎంపీడీఓ (తుఫ్రాన్), రాజేందర్, వెంకటనర్సయ్య, శివానంద్ రెడ్డి, శ్యామ్, రహీం హునాని, సురేందర్, మోహన్, ఇక్రామ్, ఇబ్రహీం, లక్ష్మణ్‌తో పాటు క్యారమ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి వేడుకలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ్చల్ పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది

ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరుడు దొడ్డి కొమురయ్య కురుమ అన్నారు.తెలంగాణ గడ్డపై భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన గొప్ప మహనీయులన్నారు. బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం దొడ్డి కొమురయ్య కురుమ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని పిలుపు నిచ్చారు.జనగామ జిల్లా కడకవెండి గ్రామంలో గొర్రెల పెంపకందార్ల కుటుంబంలో జన్మించిన దొడ్డి కొమురయ్య కమ్యూనిస్టు భావాలను పునికి పుచ్చుకొని సాయుధ పోరాటాలు చేశారని గుర్తు చేశారు.

ఇలాంటి తెలంగాణ మహనీయులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు.ఇలాంటి బహుజన నాయకుల స్మృతులను గౌరవించుకోవడంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ పురపాలక సంస్థ ఎప్పుడూ ముందుంటుందని మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు గౌర్ల మధు కురుమ,మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ 297 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, 298 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బత్తుల శివ కుమార్ యాదవ్ ,కౌడే మహేష్ కురుమ, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్, నారెడ్డి రవీందర్ రెడ్డి, మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు), సీనియర్ నాయకులు గోమారం బాల్ రెడ్డి, తొంట యాదయ్య, బొక్క రఘుపతి రెడ్డి, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, ఉదండపురం సత్యనారాయణ, పెగుడ శ్యాంరావ్, సద్ది ప్రకాష్ రెడ్డి, పానుగంటి మహేష్ కుమార్, ఆటో విజయ్, పత్తి శంకర్, తొంట సుధాకర్, పత్తి ఆంజనేయులు, శ్రీరాం రెడ్డి,గణేష్,వేముల రంజిత్ రెడ్డి, కురుమ సంఘం నాయకులు మైల జీతయ్య కురుమ, గోపు నాగరాజు కురుమ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టును బెదిరించిన కాచిగూడ కమేల కాంట్రాక్టర్

- 'వీడియోలు డిలీట్ చేయి.. లేదంటే నీ అంతు చూస్తా" అంటూ హెచ్చరికలు
- కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ హామీ
- "జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగిస్తే సహించం.. చట్టపరంగా పోరాడుతాం" -- ఎండి సద్దాం హుస్సేన్

హైదరాబాద్( ప్రశ్న న్యూస్ ) హైదరాబాద్ ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమైన మీడియా విధులకు ఆటంకం కల్పిస్తూ, జర్నలిస్టును బెదిరించిన కాచిగూడ కమేల కాంట్రాక్టర్ బషీర్ హుస్సేన్‌పై అంబర్‌పేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి సద్దాం హుస్సేన్, జర్నలిస్టు ప్రవీణ్ ముదిరాజ్ కలిసి కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ రాజశేఖర్‌కు ఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్‌హెచ్‌ఓ రాజశేఖర్, ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితుడిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎండి సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ.. కమేల సమస్యలపై తమ గోడును వినిపించేందుకు వ్యాపారులు మీడియాను ఆహ్వానించారని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా వీడియోలు, ఫోటోలు చిత్రీకరిస్తుండగా కాంట్రాక్టర్ బషీర్ హుస్సేన్ అడ్డుకుని, "నువ్వు ఎవరు.? ఇక్కడ వీడియోలు ఎందుకు తీస్తున్నావు.? ఫోటోలు, వీడియోలు తీయొద్దు, తీస్తే నీ అంతు చూస్తా" అంటూ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపించారు. అంతటితో ఆగకుండా అనంతరం వాట్సాప్ కాల్ చేసి, "నీ దగ్గర ఉన్న వీడియోలన్నీ వెంటనే డిలీట్ చేయి.. డిలీట్ చేయకపోతే నీ సంగతి చూస్తా" అంటూ తీవ్ర బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జర్నలిస్టుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించడం, బెదిరింపులకు పాల్పడడం ప్రజాస్వామ్య విలువలపై దాడి అని పేర్కొన్న ఫిర్యాదుదారులు,



నిందితుడిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.

## అర్ధరాత్రి హాస్టల్ నుంచి బయటకు వచ్చిన విద్యార్థిని, అప్రమత్తమైన సీఐ రవికుమార్

సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింపు



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) సిద్దిపేట గజ్వేల్ పట్టణంలో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్న పోలీసుల కారణంగా హాస్టల్ నుంచి బయటకు వచ్చిన ఓ విద్యార్థిని సురక్షితంగా తన తల్లిదండ్రుల చెంతకు చేరింది.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గుండన్నపల్లి సమీపంలోని తెలంగాణ మైనారిటీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న గుగులోత్ రితిక (13) హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఎవరికి చెప్పకుండా పాఠశాల నుంచి బయటకు వచ్చింది.అదే సమయంలో గజ్వేల్ సీఐ రవికుమార్ పోలీసు సిబ్బందితో కలిసి రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్న విద్యార్థినిని గుర్తించారు. ఆమెను వెంటనే తమ సంరక్షణలోకి తీసుకుని వివరాలు ఆరా తీశారు. అనంతరం జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డికి సమాచారం అందించి, విద్యార్థిని తల్లిదండ్రులను ఫోన్ ద్వారా సంప్రదించారు.తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్న అనంతరం విద్యార్థినిని సురక్షితంగా వారికి అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ, పిల్లలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడి ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా ఉపాధ్యాయులు, వార్డెన్లు లేదా తల్లిదండ్రులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల మానసిక పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థిని క్షేమంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన గజ్వేల్ పోలీసుల అప్రమత్తతపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల సేకరణ

భూ యజమానులతో రెవెన్యూ, రైల్వే అధికారుల చర్చలు



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ మండల పరిధిలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు అధికారులు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా మేడ్చల్ మండలంలోని ప్రముఖ కూడలి అయిన అయోధ్య చౌరస్తా సమీపంలో అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి ముమ్మర ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రెవెన్యూ మరియు రైల్వే అధికారులు వేగవంతం చేశారు. గురువారం బ్రిడ్జి నిర్మాణ ప్రాంతంలో రైల్వే ల్యాండ్ అక్విజిషన్ జనరల్ కన్సల్టెంట్ రాఘవేందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చందన్, మరియు జీపీఓ లక్ష్మీకాంత్ లు పర్యటించారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన స్థలాలను పరిశీలించిన అధికారులు, స్థానిక భూ యజమానులతో మాట్లాడారు.

**నష్టపరిహారం అందిస్తాం: అధికారులు :**

ఈ సందర్భంగా అధికారులు భూ యజమానులతో మాట్లాడుతూ, అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం వల్ల స్థానికంగా ట్రాఫిక్ సమస్యలు శాశ్వతంగా తొలిగిపోతాయని వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చి సహకరించాలని వారు కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూములు కోల్పోతున్న యజమానులందరికీ తగిన నష్టపరిహారం సకాలంలో అందేలా చూస్తామని అధికారులు ఈ సందర్భంగా స్పష్టమైన హామీ ఇచ్చారు.

## పేద కుటుంబానికి అండగా సీఎం సహాయనిధి

మల్లం సుమతి చొరవతో జీడిపల్లి జయమ్మకు
రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) వరంలా మారుతోందని బీజేపీ సీనియర్ నాయకురాలు మల్లం సుమతి అన్నారు. ఆమె చొరవతో సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామానికి చెందిన జీడిపల్లి జయమ్మకు మంజూరైన రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును శనివారం అందజేశారు.ఈ సందర్భంగా మల్లం సుమతి మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి త్వరితగతిన ఆర్థిక సహాయం అందడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు.చెక్కు అందుకున్న జీడిపల్లి జయమ్మ కుటుంబ సభ్యులు సహకరించిన మల్లం సుమతికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీడిపల్లి బాగిరెడ్డి, బాలిరెడ్డి, సురేంద్రరెడ్డి, వంజరి రాజయ్య, పుల్లయ్య, చెప్యాల రాజయ్య, గొడుగు రాజు, గొడుగు కుమార్, టాంకరి పరుశరాములు, జీడిపల్లి అంజిరెడ్డి, స్వామిరెడ్డి, గొడుగు అజయ్, జీడిపల్లి కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో అద్భుత జలబుగ్గ

- బండ నుంచి నిరంతరం ఉబికి వస్తున్న నీరు
- ఈ నీరుకి రోగాలను నయం చేసే గుణం ఉందంటూ ప్రచారం



మల్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా,మల్యాల మండలంలోని కొండగట్టు పుణ్యక్షేత్రంలో మెట్ల సమీపంలో ఉన్న జలబుగ్గ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. చిన్న బండరాయి నుంచి ఏడాది పొడవునా చల్లని నీరు ఉబికి రావడం ఈ ప్రాంత ప్రత్యేకత. స్థానికుల విశ్వాసం ప్రకారం, ఈ నీటికి ఔషధ గుణాలు ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెబుతారు. కరువు సమయంలో ఈ నీటితో గ్రామాల్లో పూజలు చేస్తే వర్షాలు కురుస్తాయని రైతులు నమ్ముతుంటారు. పురాణాల ప్రకారం, శ్రీ ఆంజనేయస్వామి గంగాదేవిని ప్రసన్నం చేసుకునేందుకు ఇక్కడ తపస్సు చేయగా, గంగాదేవి ఈ ప్రదేశంలో జలధారగా ఉద్భవించిందని పూర్వీకులు చెబుతుంటారు. దట్టమైన అడవులు, వనమూలికల మధ్యగా ప్రవహించే ఈ నీరు సహజసిద్ధంగా స్వచ్ఛంగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ జలబుగ్గ గురించి చాలా మందికి తెలియకపోవడం, అక్కడికి వెళ్లే మార్గం సౌకర్యంగా లేకపోవడంతో ప్రభుత్వం అభివృద్ధి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏటూరునాగారంలో మండల కార్యవర్గ సమావేశం

బ్రిడ్జి పనులపై మంత్రి సీతక్కకు భూక్యా జవహర్ ప్రశ్నలు




ఏటూరునాగారం(ప్రశ్న న్యూస్) మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు వినుకొల్ల చక్రవర్తి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జవహర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, ఏటూరునాగారం మండలంలోని దొడ్ల, కొండాయి బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కొండాయికి వరదలు వచ్చిన సమయంలో ఏడుగురు ప్రజలు అన్యాయంగా మరణించారని, అప్పుడు కన్నీటి పర్యంతమైన మంత్రి సీతక్క గారు ఇప్పటివరకు బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. మరో 10 మంది మరణించాల్సిందేనా? అని ప్రశ్నించారు.రామన్నగూడెం కరకట్ట నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదని, కొన్ని రోజుల క్రితం తాత్కాలిక ఇసుక బస్తాలతో చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఎడిశెట్టిపెల్లి బ్రిడ్జి బాధితుల సమస్యలపై స్పందిస్తూ, గతంలో తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అధికారంలో లేనందున, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదని మంత్రి చెప్పారని గుర్తుచేశారు. "మళ్లీ మీరు అధికారంలోకి వచ్చి మంత్రి అయిన తర్వాత కూడా ఆ బ్రిడ్జి పూర్తికాకపోవడం విడ్డూరం. పడవలు వేసి కొబ్బరికాయలు కొడితే ప్రజల సమస్యలు తీరవు" అని భూక్యా జవహర్ అన్నారు.

**సమావేశంలో పాల్గొన్నవారు:** ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర చారి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు కుర్ర సుమలత, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, మహిళా జిల్లా నాయకురాలు పలకగంగ, మండల ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్, మాజీ ఎంపీటీసీ ఎర్రల్ల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు దుర్గం దుర్గారావు, మాజీ మండల అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్, మహిళా మండల సీనియర్ నాయకురాలు ఆత్మూరి ప్రేమలత, మండల సోషల్ మీడియా కన్వీనర్ దుర్గం శ్రావణ్, మండల యూత్ నాయకుడు కొండగొర్ల రాంబాబు, మహిళా మండల నాయకురాలు మలకం స్వరూప, గోరింట వినోద, మండల నాయకురాలు వినుకొల్ల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లు

- జూలై 6న కౌన్సిలింగ్
- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ
జిల్లా సమన్వయ అధికారి : జేజే థెరిస్సా



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ)ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం జూలై 6న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రిజిస్ట్రేషన్ ఉంటుంది.జిల్లాలోని బద్దెనపల్లి, ముస్తాబాద్, చిన్నబోనాల,నర్మాల, ఇల్లంతకుంట,వేములవాడ (బాలికలు), బోయినిపల్లి (బాలురు) గురుకుల కళాశాలల్లో మిగిలిన సీట్లను ఈ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జిరాక్స్ సెట్లను తీసుకొని హాజరు కావాలని జిల్లా సమన్వయ అధికారి జే.జే. థెరిస్సా సూచించారు. సందేహాల నివృత్తి కోసం సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని తెలిపారు.

## తాగొద్దనందుకు భార్యను హతమార్చాడు



**హైదరాబాద్** బాచుపల్లి పరిధిలో భార్యను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఏపీకి చెందిన బాలకృష్ణ తరచూ మద్యం సేవించడం భార్యతో గొడవపడేవాడు. ఇదే క్రమంలో గత నెల 20న మళ్లీ గొడవ జరగ్గా, బాలకృష్ణ తన భార్య భార్గవి (35) గొంతు నులిమి, తలను గోడకు బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం చీరతో ఫ్యాన్‌కు వేలాడదీసి ఆత్మహత్యగా నమ్మించే ప్రయత్నం చేశాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారించారు. నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## మంత్రి సమక్షంలో బద్వేల్‌లో తెలుగు తమ్ముళ్ల రచ్చ రచ్చ



**బద్వేలు** బద్వేల్ లో రాష్ట్ర మంత్రి సవిత సమక్షంలో తెలుగు తమ్ముళ్లు రచ్చ రచ్చ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి విషయంపై శుక్రవారం రాత్రి బద్వేల్ లోని రాఘవేంద్ర కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు సమావేశానికి రాష్ట్ర మంత్రి సవితా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి పరిశీలకులు నాగేంద్ర హాజరయ్యారు సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు పార్టీనియోజకవర్గ ఇన్చార్జి విషయంపై సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు జై సూర్యనారాయణ రెడ్డి జై రితేష్ అంటూ పోటాపోటీగా నినాదాలు చేస్తూ అరుపులతో రాఘవేంద్ర గ్రాండ్ దద్దరిల్లిందిదీంతో అసహనానికి గురైన మంత్రి కార్యకర్తలపై ఘాటుగా స్పందించారు క్రమశిక్షణ తప్పితే అధిష్టానం చర్యలు తప్పవని హెచ్చరించారు పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలి తప్ప ఇలా అంతర్గత గొడవలతో రచ్చ చేయడం సరికాదని మంత్రి మందలించారు మీ అరుపులకు కేకలకు భయపడే బిడ్డను కాదన్నారు నేను కూడా రాయలసీమ బిడ్డ అని గట్టిగా సమాధానం ఇచ్చారు సమావేశం కేవలం రాష్ట్రంలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కోసమేనని ఏ నిర్ణయం అయినా కార్యకర్తల ఇష్టం మేరికే ఉంటుందన్నారు కార్యకర్తలు అభిప్రాయాలు మండలాల వారిగా అర్జీల రూపంలో ఇవ్వాలని మంత్రి కోరారు ఆ మేరకు మండలాల ఇన్చార్జిలతో విడివిడిగా సమావేశమై వినతి పత్రాలు స్వీకరించారు అనంతరం మంత్రి పత్రికా విలేకరుల సమావేశంలో కొన్ని విషయాల గురించి మాట్లాడారు కాగా సమావేశం ముగిసిన తరువాత కూడా తెలుగు తమ్ముళ్ల మధ్య మంటలు చల్లారలేదు ఆల్ కళ్యాణమండపం బయట కూడా రోడ్డుపై ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి ఉధృతకు దారితీసింది అక్కడే ఉన్న పోలీసులు రెండు వర్గాలకు సర్ది చెప్పడంతో గొడవ కాస్త సద్దుమణిగింది

## అర్ధరాత్రి తప్పిపోయిన బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన గజ్వేల్, జగదేవ్‌పూర్ పోలీసులు




**సిద్దిపేట** గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ప్రాజ్ఞాపూర్ బస్ స్టాండ్ వద్ద ఒక బాలిక ఒంటరిగా తిరగడం గమనించారు. వెంటనే అప్రమత్తమైన ఇన్‌స్పెక్టర్, బాలిక వద్దకు వెళ్లి వివరాలు విచారించారు. తనకు ఆ పాఠశాలలో చదువుకోవడం ఇష్టం లేక, పాఠశాల నుండి ఎవరికీ చెప్పకుండా బయటికి వచ్చేసినట్లు ఆ బాలిక తెలిపింది. రాత్రి సమయం కావడం, బాలిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇన్‌స్పెక్టర్ రవికుమార్ వెంటనే బాలిక గ్రామం పరిధి అయిన జగదేవ్‌పూర్ ఎస్‌ఐ కృష్ణారెడ్డి కి సమాచారం అందించారు. రంగంలోకి దిగిన జగదేవ్‌పూర్ ఎస్‌ఐ కృష్ణారెడ్డి, బాలిక వివరాలను సేకరించి, వారి తల్లిదండ్రులను సంప్రదించి బాలికను సురక్షితంగా వారికి అప్పగించారు.

## నూతన ఎంపీడీవో, ఎమ్మార్వోలను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**పోరుమామిళ్ల (బి. కోడూరు )** బి. కోడూరు మండలం నూతన ఎంపీడీవో గా వచ్చినరామకృష్ణ శర్మ ని కలిసి శాలువాతో సత్కరించి మండలంలో నీ గ్రామాలలో వీధిలైట్లు, త్రాగునీరు, రోడ్లు వంటి సమస్యల పైన మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరడమైనది. అదేవిధంగా బి. కోడూరు మండల ఎమ్మార్వో రవణమ్మ ని కలసి ఎస్‌ఐఆర్ గురించి మాట్లాడుతూ బి ఎల్ వో లకు సహాయ సహకారాలు అందించడానికి బిజెపి బి ఎల్ ఎ-2 లు ఎప్పటికీ ముందు ఉంటాము అని తెలియజేయడం జరిగినది. బద్వేల్ బిజెపి బి ఎల్ ఎ-1 బిజివేముల భాస్కర్ రెడ్డి గారు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బిఎల్ఎ-2 లు ప్రతి ఒక్కరూ బూతులలో బిఎల్ఓ లకు వారి వెంట ఉంటూ సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని చెప్పి కోరడమైనది. ఈ కార్యక్రమంలో బి.కోడూరు మండలం అధ్యక్షుడు పోలుబోయిన రవిచంద్ర, కడప జిల్లా ఓబీసీ కార్యదర్శి మున్నెల్లి చిన్నగురయ్య, కడప జిల్లా కిసాన్ మోర్చా ఉప అధ్యక్షులు గాజులపల్లి శివా రెడ్డి తదితర నాయకులు పాల్గొనడం జరిగినది

# కబ్జాదారులపై 'హైడ్రా' పంజా..

# 20 కోట్ల భూమి స్వాధీనం

- మేడ్చల్ సాయి శ్రీ నిలయంలో అక్రమ కట్టడాల కూల్చివేత
- రూ. 20 కోట్ల పార్కు స్థలానికి హైడ్రా ఫెన్సింగ్.. కాలనీవాసుల హర్షం
- ప్రజావాణి' ఫిర్యాదుతో మెరుపు వేగంతో స్పందించిన అధికారులు
- 1,970 గజాల స్థలానికి ఫెన్సింగ్.. కాలనీవాసుల హర్షాతిరేకాలు




మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) రాష్ట్రంలో భూకబ్జాదారుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్న 'హైడ్రా' మరో భారీ అక్రమణను ఛేదించింది. కాలనీల్లోని పార్కు స్థలాలను మింగేస్తూ, ప్రజలకు ప్రాణవాయువు లేకుండా చేస్తున్న అక్రమార్కుల ఆట కట్టించింది. మేడ్చల్ మండల కేంద్రంలో సుమారు రూ. 20 కోట్ల మార్కెట్ విలువ గల పార్కు స్థలాన్ని కబ్జాదారుల కోరల నుంచి విడిపించి, శనివారం విజయవంతంగా స్వాధీనం చేసుకుంది. క్రమబద్ధమైన లేఅవుట్‌ను సైతం ట్యాంపర్ చేసి ప్లాట్లుగా మార్చేస్తున్న ముఠా వ్యూహాన్ని హైడ్రా అధికారులు భగ్నం చేశారు.

### 24 ఏళ్ల క్రితం నాటి లేఅవుట్‌లో అక్రమ వ్యూహం..

మేడ్చల్ మండల పరిధిలోని సర్వే నంబర్లు 873, 882 పరిధిలో ఈ వివాదం నెలకొంది. గత 2000 సంవత్సరంలో 13.31 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 256 ప్లాట్లతో సాయి శ్రీ నిలయం పేరిట ఒక సువిశాలమైన లేఅవుట్ వెలిసింది. నిబంధనల ప్రకారం ఈ లేఅవుట్‌లోని ప్లాట్ నంబర్లు 111, 112, 113, 114, 115, 116లను కలిపి మొత్తం 1,970 చదరపు గజాల స్థలాన్ని కాలనీ పార్కు కోసం ప్రత్యేకంగా కేటాయించారు.




కాలక్రమేణా ఈ ఖరీదైన ల్యాండ్‌పై కబ్జాదారుల కన్ను పడింది. ఇందులో సుమారు 400 చదరపు గజాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించడమే కాకుండా, ఎవరికీ అనుమానం రాకుండా ప్రీకాస్ట్ కాంక్రీట్ బ్లాకులతో రాత్రికి రాత్రే ప్రహరీ గోడను నిర్మించేశారు. ఆ స్థలాన్ని కూడా విడివిడి ప్లాట్లుగా చూపిస్తూ విక్రయించేందుకు స్కెచ్ వేసినట్లు సమాచారం.

### 'హైడ్రా ప్రజావాణి' తిరుగులేని అస్త్రం..

స్థానిక కబ్జాపై కాలనీ నివాసితులు మిన్నకుండిపోలేదు. తాము దాచుకున్న డబ్బులతో కొనుక్కున్న ప్లాట్ల మధ్యలో పార్కు మాయమవడాన్ని సాయి శ్రీ నిలయ రెసిడెన్సీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు తీవ్రంగా పరిగణించారు.నేరుగా 'హైడ్రా ప్రజావాణి' వేదికగా అధికారులకు గట్టి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే హైడ్రా కమీషనర్ ఆదేశాల మేరకు యంత్రాంగం కదిలింది. రెవెన్యూ, మున్సిపల్, సర్వే శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఉమ్మడి విచారణ జరిపింది. పాత సేల్ డీడ్‌లు, ఒరిజినల్ లేఅవుట్ మ్యాప్‌లను నిశితంగా పరిశీలించి, అక్కడ జరిగింది పక్కా కబ్జాయేనని అధికారులు ప్రాథమికంగా తేల్చేశారు.




### శనివారం ఉదయం యాక్షన్ ప్లాన్ తో కూల్చివేతలు, బోర్డుల ఏర్పాటు..

కబ్జా నిజమని నిర్ధారణ కావడమే ఆలస్యం.. శనివారం ఉదయమే హైడ్రా బలగాలు, కూల్చివేత యంత్రాలతో సాయి శ్రీ నిలయం కాలనీకి చేరుకున్నాయి. పార్కు స్థలంలో అక్రమంగా లేపిన ప్రీకాస్ట్ కాంక్రీట్ బ్లాకుల గోడలను జేసీబీలతో క్షణాల్లో నేలమట్టం చేశారు. కేవలం కూల్చివేతతోనే సరిపెట్టకుండా, భవిష్యత్తులో మళ్లీ కబ్జా జరగకుండా పార్కు అసలు హద్దుల చుట్టూ రక్షణగా బలమైన హైడ్రా ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసి ఈ స్థలం పార్కు కొరకు కేటాయించబడినది. ఇందులో అక్రమ కట్టడాలు శిక్షార్హం అని స్పష్టం చేస్తూ హైడ్రా అధికారిక బోర్డులను నాటారు. ప్రస్తుతం మార్కెట్ ధరల ప్రకారం హైడ్రా స్వాధీనం చేసుకున్న ఈ 1,970 గజాల భూమి విలువ సుమారు రూ. 20 కోట్ల పైమాటే ఉంటుందని అధికారులు వెల్లడించారు.

### హైడ్రాపై ప్రశంసల జల్లు..

సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు, ఫిర్యాదు చేసిన కొద్ది రోజుల్లోనే శాశ్వత పరిష్కారం చూపడం పట్ల సాయి శ్రీ నిలయం కాలనీ నివాసితులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చొరవతో తమ పిల్లలు ఆడుకోవడానికి, వృద్ధులు సేదదీరడానికి పార్కు స్థలం మళ్లీ దక్కిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు, పార్కు స్థలాల జోలికి వస్తే ఎంతటి వారినైనా వదిలేదే లేదని ఈ చర్యతో హైడ్రా మరోసారి నిరూపించిందని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# కరాటే శిక్షణ.. ఆత్మరక్షణ

- దాడులను ఎదుర్కొనేందుకు ఒంటిపై వస్తువులే ఆయుధాలు
- మానసిక స్థైర్యమే ప్రమాదాల నుంచి సమయస్ఫూర్తి, తెగువ చూపిస్తే రక్షణ
- యువతులలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు కరాటేలో ఉచిత శిక్షణ
- నెలల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్లు
- ప్రత్యేక శిక్షకులతో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సమయంలో శిక్షణ
- సద్వినియోగం చేసుకుంటున్న చిన్నారులు, యువతులు

పాలిచ్చే తల్లి పాలించే రోజు వచ్చినా... అన్ని రంగాల్లో మహిళలు సాధికారిత సాధిస్తున్నా... మహిళలపై జరుగుతున్న దాడుల్లో మాత్రం ఏ మార్పు రావట్లేదు. లైంగిక, శారీరక, మానసిక వేధింపులు ఏమాత్రం తగ్గడం లేదు. పసికందు నుంచి పండు ముసలి దాకా వయోభేదం లేకుండా ప్రతి స్త్రీ ఏదో ఓ చోట నిత్యం వేధింపులకు తప్పిస్తుంది గురవుతూనే ఉంది. ఇప్పుడు దాడులకు సైతం తెగిస్తున్న దుండగుల చేతిలో బలవుతూనే ఉన్నారు ఆడపడుచులు. అయితే ఇలాంటి వేధింపుల నుంచి తప్పించుకునే శక్తి వారిలోనే ఉంది. మహిళ శారీరకంగా అబలే అయినా మానసికంగా సబలే



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )మహిళలకు కరాటే ఆత్మరక్షణ సాధనం. కరాటే ఎందుకనే మాటలు పట్టించుకోవద్దు. మారుతున్న సమాజంతో పాటు పెరుగుతున్న దాడుల నుంచి తనకు తాను కాపాడుకునే మార్గాన్ని కరాటే శిక్షణలో శిక్షణ ఇచ్చే మాస్టర్లు నేర్పిస్తారు. ఈ కరాటే శిక్షణ ద్వారా దాడి చేసే వ్యక్తిపై దాడికి గురయ్యే చిన్నారులు, యువతులు, మహిళలు తమ కాళ్లను, చేతి వేళ్లను ఉపయోగించే ఎదుటి వ్యక్తిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవచ్చు.

### శక్తి లేదనే ఆలోచన మనసులో బలంగా ముద్రపడటం..

ఎదుటి వ్యక్తి దాడి చేస్తున్నాడనే విషయం తెలియగానే వి నిచ్చేష్టుల వుతారు మహిళలు. దానికి కారణం మాకు ఎదురించే శక్తి లేదనే ఆలోచన మనసులో బలంగా ముద్రపడటం. అయితే పురుషులు శారీ రకంగా బలవంతులైనప్పటికీ మానసికంగా మాత్రం మహిళలే బలవంతులు. క్షణాల్లో నిర్ణయం తీసుకునే సామర్థ్యం కూడా స్త్రీలతో ఎక్కువ ఉంటుందంటారు. నిపుణులు దుండగుల దాడి నుంచి తమను తాము రక్షించుకునేందుకు కరాటే నేర్చుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రమాదం నుంచి బయట పడేసే మార్గాలు..

యువతులు, మహిళలు పనిచేసే కార్యాలయానికో, కాలేజీకి వెళ్లే సమయంలోనో దుండగులు వారిపై దాడికి తెగబడుతుంటారు. ఇలాంటి సమయంలో చాలామంది మహిళలు భయంతో కళ్ళు మూసుకుంటారు. ఇదే ప్రధాన సమస్య. ప్రత్యర్థి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఏదో ఓ విధంగా తప్పించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు చేతిలో ఉ న్న వస్తువుల్ని ఆయుధంగా వాడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అగంతకుడు ముందు పిలిచినప్పుడు.. ఎదుర్కొనేందుకు ఏ ఆయుధం అక్కర్లేదు.. మీ ఒంటిపై ఉన్న వస్త్రమే మీ కరవాలం.. మీ బల్లపై ఉ న్న పెన్ను..



తలలో ఉన్న పిన్నులు చేతిలో కత్తులు.. చేతిలో ఉన్న గొడుగు, చేతి గోర్లు, గాజులు సైతం పదునైన ఆయుధాలు. ఈ ఆయుధాల తోడుతోపాటు మీరు కరాటే శిక్షణ తీసుకుంటే



మీపై, మీ తోటి స్నేహితులు, చిన్నారులు, మహిళలపై దాడులు జరగకుండా నిలువరించవచ్చు.

# రాష్ట్ర ప్రభుత్వ కనువిప్పు కోసమే కేటీఆర్ పర్యటన...

## ఎస్ఐఆర్ ప్రక్రియను పర్యవేక్షించిన రాగిడి లక్ష్మారెడ్డి, మంద సంజీవరెడ్డి

**-బోడుప్పల్లో పోలింగ్ బూత్ నెంబర్ 426 లో నేతల పర్యవేక్షణ**

**-అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో బోడుప్పల్ పోలింగ్ బూత్ నెంబర్ 426 లో బిఎల్ఏ మైసగల్లా శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో మల్కాజ్గిరి బిఆర్ఎస్ కంటెస్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి, బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ తదితరులు ముఖ్య అతిథులు ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఓటర్లకు ఎస్ఐఆర్ ఫాములను అందించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి, మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు వెంటనే ఓటును నమోదు చేసుకోవాలని, అర్హత ఉన్న వారి ఓట్లు తొలగిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బి ఎల్ ఏ, బి ఎల్ వో లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నాయకుల కొత్త చక్రపాణి గౌడ్, బొమ్మక్ విశ్వనాథ్, ఉప్పరి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

**విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్.**

**స్వామి వివేకానంద 124వ వర్ధంతి వేడుకలు**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వివేకానంద స్టాచ్యూ ఫౌండర్ అండ్ చైర్మన్ బెజ్జంకి డిగంబర్ మాట్లాడుతూ స్వామి వివేకానందని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భారత దేశ గొప్పతనాన్ని సంస్కృతిని ప్రపంచ వ్యాప్తం చేసింది స్వామి వివేకానంద అని ఆయన పేర్కొన్నారు. చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభల్లో హిందూ మత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని ఆయన తెలిపారు. స్వామి వివేకానంద మాటలు నేటి యువతకు గొప్ప మార్గదర్శకంగా ఉంటాయని ఆయనను ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకోవాలని, మంథని పట్టణంలో నేను ఈ విగ్రహం నెలకొల్పడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నానని దీనికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్వామి విగ్రహ ఫౌండర్ అండ్ చైర్మన్ బెజ్జంకి డిగంబర్, బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఆర్ఎస్ఎస్ ప్రముఖులు కనుకుంట్ల స్వామి, యువకుడు మంథని రాజేశం తోపాటు తదితరులు పాల్గొన్నారు




## తీవ్ర కడుపు నొప్పితో యువకుడి ఆత్మహత్య

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన న్యాలపల్లి వంశీకృష్ణ (26) తీవ్ర కడుపు నొప్పిని తట్టుకోలేక శనివారం మాన్వాడ గ్రామంలో తన అమ్మమ్మ ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లి న్యాలపల్లి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**సునీత లక్ష్మారెడ్డి మురళి యాదవ్ వాల్దాస్ మల్లేశం గౌడ్**







మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన మాల్కె శ్రీశైలం సుజాత దంపతుల కుమార్తె శిరీష వివాహ కొల్చారం మండలం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వివాహం కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ బిజెపి పార్టీ మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన వధూవరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో హాయిగా జీవించి మీ దాంపత్య జీవితం ఇలాగే కొనసాగాలని ఆశీర్వదించారు ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ సాదుల స్వప్న ఊషయ్య, మాజీ సర్పంచ్ గోదావరి వెంకటరాములు, ఉప సర్పంచ్ చందపురం నిర్మల శేఖర్ యాదవ్, ఎంబరి శేఖర్ యాదవ్, నాగులాగారి దుర్గా గౌడ్ జర్నలిస్టు నాగరాజుగౌడ్ వడ్ల సంతోష్ కుమార్, వడ్ల చంద్రశేఖర్, ఏంబరి రాజయ్య, జుర్రు సిద్ధరాములు, టీచర్ సిద్ది రాములు, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, వార్డ్ మెంబర్ అక్కే ప్రవీణ్ యాదవ్ సాయిరాజ్,ఎంబరి శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**- కన్నెపల్లి పంపుహౌజ్‌ను సందర్శనను విజయవంతం చేయాలి.**

**- మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





మంథని ( ప్రశ్న న్యూస్) శంకరన్న గోదావరినదిలో వృధాగా పోతున్న నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ పర్యటన చేపట్టినట్లు మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. ఈ నెల 05న కేటీఆర్ పర్యటన నేపథ్యంలో ఆయన కన్నెపల్లి పంపుహౌజ్‌ను సందర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బరాజ్ పిల్లర్లు దెబ్బతిన్నాయన్న సాకుతో ప్రభుత్వం రెండేళ్లుగా ప్రాజెక్టులో నీళ్ల ఆపడం లేదన్నారు. మేడిగడ్డ బరాజ్‌కు సంబంధం లేకుండా కన్నెపల్లి పంపుహౌజ్ ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని, ప్రతి రోజు ఒక టీఎంసీ నీరు వృదాగా పోతున్నా ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని అన్నారు. రెండేళ్లుగా ప్రాజెక్టుల్లో నీళ్లు ఆపకపోవడం మూలంగా ఈ ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటి పోయి రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే మాజీ మంత్రి , భిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శన చేపట్టినట్లు ఆయన వివరించారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మళ్లించడం ఆవక తవకలకు పాల్పడితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవు

**జిల్లా పౌరసరఫలాధికారి నిత్యానంద్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్, వారి సిబ్బంది మరియు స్టేట్ టాస్క్ ఫోర్స్ టీమ్-2, హైదరాబాద్ అధికారులతో కలిసి మెదక్ పట్టణంలోని ఎన్. నర్సమ్మ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784018 లో ఆకస్మికతనిఖీలునిర్వహించారని విద్యానంద్ తెలిపారు తనిఖీలలో షాపులో 12.42 క్వింటాళ్ల సన్న బియ్యం మరియు 61.28 క్వింటాళ్ల దొడ్డ బియ్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్‌పై అత్యావశ్యక వస్తువుల చట్టం, 1955 ప్రకారం సెక్షన్ 6-ఏ కింద కేసు నమోదు చేయడం జరిగింది. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, తదుపరి జిల్లా కలెక్టర్ (సివిల్ సప్లైస్) వారి ఆదేశాలు వెలువడే వరకు దుర్గాప్రసాద్ నిర్వహిస్తున్న ఫెయిర్ ప్రైస్ షాప్ నెం. 1784002 కు సదరు షాపు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరా అధికారి మాట్లాడుతూ, మెదక్ జిల్లాలోని ఏ ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ అయినా పీడీఎస్ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలించడం, మళ్లించడం లేదా దుర్వినియోగం చేసినట్లు గుర్తిస్తే, వారిపై కూడా సెక్షన్ 6-ఏ కింద కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

## ఫారెస్ట్, పోలీసు అధికారుల వేధింపులపై విశ్వకర్మల ఆందోళన

**- విశ్వకర్మ వృత్తిదారులపై వేధింపులు ఆపాలి**

**- విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం**

**- విశ్వకర్మల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**

**- బ్రహ్మశ్రీ రఘునాథ్**

**- విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**

**- రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు రఘునాథ్**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్‌లో కార్పెంటర్లు, స్వర్ణకారులపై అటవీశాఖ, పోలీసు అధికారుల వేధింపులు, కులవృత్తిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో కరీంనగర్‌లో శనివారం జరిగిన ఈ సమావేశానికి వేణుగోపాల చారి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బ్రహ్మశ్రీ రఘునాథ్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పాములపర్తి శ్రీనివాస చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణాచారి, కరీంనగర్ బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, ఐక్య సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మూడపల్లి అనురాధ హాజరయ్యారు. అలాగే జిల్లా సీనియర్ న్యాయవాదులు బెజ్జంకి శ్రీకాంత్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు, న్యాయవాది చల్లోజు భూమాచారి, ఈసీ సభ్యుడు, ఐక్య సంఘం జిల్లా లీగల్ అడ్వైజర్, జిల్లా సీనియర్ న్యాయవాది కనపర్తి వెంకటరమణ చారి, ముత్తోజు వేణు, కట్ట రమేష్, మంతెన శ్రీనివాస్, నందగిరి నరసింహచారి, మంచిర్యాల శ్రీనివాస్, జగదీశ్వర చారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సామనపల్లి లక్ష్మి, శ్రీరామోజు శారద, కరీంనగర్ అర్బన్ మండల అధ్యక్షులు గర్రెపల్లి శ్రీనివాస్ గంగిపల్లి, మాజీ ఎంపీటీసీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, ఐక్య సంఘం జిల్లా ముఖ్య సలహాదారులు షానగోండ రవి, ఊకంటి ఓంకార్, వేములవాడ రవీందర్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్పెంటర్లు, స్వర్ణకారులు, సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కులవృత్తులపై జరుగుతున్న అన్యాయాలు, కార్పెంటర్లు, స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, అటవీశాఖ, పోలీసు అధికారుల వేధింపులపై సుదీర్ఘంగా చర్చించారు. వృత్తిదారుల జీవనోపాధికి ఆటంకం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బ్రహ్మశ్రీ రఘునాథ్ మాట్లాడుతూ, సమావేశంలో ప్రస్తావించిన అన్ని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి చట్టపరంగా, పరిపాలనా పరంగా అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు విశ్వకర్మ వృత్తిదారుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో వివిధ గ్రూపులలో ఖాళీలను భర్తీ చేయుటకొరకు06-07-2026 సోమవారం రోజున స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుంది కావున జిల్లాలోని వివిధ వర్గాల విద్యార్థులు తమ తమ వోరిజినల్ సర్టిఫికెట్స్ ఠ జిరాక్స్ తీసుకొని 9:00 వరకు మెదక్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (గర్ల్స్)కు రావాలని వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా సమన్వయకర్త అయిన అనురాధ ఓ ప్రకటనలో తెలిపారు

## వర్షాల వేళ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తడిసిన విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండండిరైతులు పొలాల్లోని విద్యుత్ పరికరాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలిమెదక్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా వర్షం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు చేసే వారు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగావ్యవహరించాలని కోరారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఈదురుగాలులు, వర్షం సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని తెలిపారు. అలాగే వరద నీరు ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నీటితో నిండిన గుంతలను దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయంలో వాహనదారులు అతివేగాన్ని పూర్తిగా నివారించి నెమ్మదిగా వాహనాలు నడపాలని ఎస్పీ సూచించారు. రోడ్లు జారుడుగా ఉండటం, దృశ్యమానత తగ్గడం వల్ల అధిక వేగంతో ప్రయాణిస్తే వాహనం అదుపుతప్పి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనాల హెడ్‌లైట్లు, బ్రేకులు, వైపర్లు సక్రమంగా పనిచేస్తున్నాయో ముందుగానే తనిఖీ చేసుకుని, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించాలని సూచించారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్లు, తీగలు, ఇతర విద్యుత్ పరికరాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకవద్దని సూచించారు. ఉరుములు, మెరుపులు సంభవిస్తున్న సమయంలో పొలాల్లో పని చేయకుండా సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## భీంగల్ అభివృద్ధిపై ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి

**- పెండింగ్ పనుల పూర్తి కోసం వేగంగా చర్యలు**

**- భీంగల్ అభివృద్ధి కోసం సమిష్టి కృషి ఫలిస్తోంది**

**- సీఎం,మంత్రుల,ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**- కాంగ్రెస్ పార్టీ భీంగల్ మండలాధ్యక్షులు : మల్లెల లక్ష్మణ్**



భీంగల్ (ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయించేందుకు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని భీంగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ తెలిపారు. భీంగల్ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి దూరంగా ఉన్న తహసీల్దార్ కార్యాలయాన్ని బస్టాండ్ సమీపంలోని పంచాయతీరాజ్ భవనానికి తరలించేందుకు మంత్రి సీతక్క సహకారంతో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.9 లక్షలు మంజూరయ్యాయని, కలెక్టర్ అనుమతుల అనంతరం పనులు ప్రారంభమవుతాయని



తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 100 పడకల ఆసుపత్రికి రూ.2.56 కోట్లు మంజూరు చేయించడంలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కృషి చేశారని పేర్కొన్నారు. భీంగల్ కోర్టు మంజూరులో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి గాడికోగాడి ప్రవీణ్ కుమార్, మహేష్ కుమార్ గౌడ్తో పాటు అన్ని రాజకీయ పార్టీల సహకారం ఉందన్నారు. అలాగే గత ఏడాది వర్షాలతో దెబ్బతిన్న బడా భీంగల్ రోడ్డు, ప్రమాదకరంగా మారిన వంతెన మరమ్మతులు త్వరలో చేపడతామని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, భట్టి విక్రమార్క, సీతక్క, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, నగేష్ రెడ్డిలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరస అనంతరావు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో కల్తీ ఆహారంపై హెచ్ ఫాస్ట్ ప్రత్యేక బృందాల దాడులు

- 100 రోజుల్లో 185 కేసులు.. కల్తీ ఆహారంపై హెచ్-ఫాస్ట్ పంజా.. 121 టన్నుల ఆహార పదార్థాలు సీజ్
- దీనిని సీరియస్ గా తీసుకున్న కమిషనర్ వీసి సజ్జనార్ - ప్రజలకూడా బయటఫుడ్ ఇంపార్టెంట్ ఇవ్వద్దు..
- లేనిపోని రోగాలు కొన్నిటెచుకోవొద్దు






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )** హైదరాబాద్లో కల్తీ ఆహారంపై హెచ్ ఫాస్ట్ ప్రత్యేక బృందం ఉక్కుపాదం మోపింది. కేవలం 100 రోజుల్లోనే 185 కేసులు నమోదు చేసి 121 టన్నుల నాసిరకం, కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుంది. కెమికల్స్ పండించిన పండ్లు, నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్, చికెన్ వ్యర్థాలు, కల్తీ పన్నీర్, ఖోవా, నెయ్యి వంటి పదార్థాలు భారీగా పట్టుబడ్డాయి. కల్తీ వ్యాపారులపై అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అయినా అక్రమార్కులు అవినీతి దందా ఆపడం లేదు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూనే ఉన్నారు.

### కల్తీ మాఫియాపై పోలీసులు భారీ స్థాయిలో ఉక్కుపాదం

హైదరాబాద్ మహా నగరంలో నాసిరకం, కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఫుడ్ అడల్టేషన్ సేఫ్టీ టీమ్ (హెచ్ ఫాస్ట్) టీమ్ కేవలం 100 రోజుల్లోనే సంచలన ఫలితాలు సాధించింది. మార్చి 19వ తేదీ నుంచి చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 185 కేసులు నమోదు చేసి, 121 టన్నులకుపైగా కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ ఆధ్వర్యంలో 36 మంది సభ్యులతో పనిచేస్తున్న హెచ్ ఫాస్ట్ బృందం జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఆహార తయారీ కేంద్రాలు, గోదాములు, ఐస్క్రీమ్ ఫ్యాక్టరీలు, హాస్టల్ కిచెన్లు, వాటర్ ప్లాంట్లపై విస్తృతంగా దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే అనేక ఆహార పదార్థాలు వెలుగులోకి రావడం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే కేవలం కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకోవడమే కాకుండా వాటిని నిర్వహిస్తున్న వారిపై భారీ చలాన్ల తో పాటు కేసులు నమోదు చేసి జైలుకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

### స్వాధీనం చేసుకున్న కల్తీ ఆహార పదార్థాలు..

స్వాధీనం చేసుకున్న వాటిలో 27 వేల కిలోల నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్, 25 వేల కిలోల రసాయనాలతో కృత్రిమంగా పండించిన పండ్లు.. 60 టన్నులకు పైగా చికెన్ వ్యర్థాలు, 15 టన్నుల నాసిరకం మాంసం.. 9,260 కిలోల నిల్వ పచ్చళ్లు.. కల్తీ ఖోవా, టీ పొడి, పన్నీర్, క్రీమ్, నెయ్యి, పెరుగు వంటి పదార్థాలు ఉన్నాయి. ముఖ్యంగా పన్నీర్ తయారీలో ప్రమాదకర రసాయనాలు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

### ఎక్కడ ఎన్ని కేసులు..

ప్రాంతాల వారీగా చూస్తే రాజేంద్రనగర్ జోన్లో అత్యధికంగా 55 కేసులు, గోల్కొండలో 44, సికింద్రాబాద్లో 35, చార్మినార్లో 21, శంషాబాద్లో 13, జూబ్లీహిల్స్లో 12, ఖైరతాబాద్లో 5 కేసులు నమోదయ్యాయి. అదనంగా మరో 247 కేసులను ఫుడ్ సేఫ్టీ విభాగానికి తదుపరి చర్యల కోసం బదిలీ చేశారు.

### కల్తీ ఫుడ్ పై పోలీస్ కమిషనర్ విసి. సజ్జనార్ సీరియస్.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ కల్తీ ఆహార వ్యాపారులపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కల్తీ ఆహారం వల్ల చిన్నారుల ఎదుగుదల దెబ్బతినడంతో పాటు క్యాన్సర్, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అయినా అక్రమార్కులు పట్టించుకోవడం లేదు దానితో కల్తీ ఆహారం తయారు చేసే వాళ్లపై కేసులు వేసి వెంటనే జైలుకు పంపాలని ప్రజలు సిపిని కోరుతున్నారు.

### పద్ధతులు పాటించనివారిణి హెచ్చరిక..

హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగి ఉండాలని తేల్చి చెప్పారు. సిబ్బంది మాస్కులు, క్లౌజులు ధరించాలని, వాడిన వంటనూనెను మళ్లీ ఉపయోగించకూడదని, ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులు ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వ్యాపార సంస్థలను వెంటనే సీజ్ చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలుతీసుకుంటామని పోలీస్ కమిషనర్ విసి. సజ్జనార్ తెలిపారు.

# పరారీలో నిందితులు.. పోలీసుల మౌనం ఎందుకు.?

- రాజకీయ అండతో చట్టాన్ని ధిక్కరిస్తున్నారా.? - కేసు నమోదై రోజులు గడుస్తున్నా అరెస్టులు ఉండవా.?

**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** బోడుప్పల్ దేవేందర్ నగర్లో జరిగిన దాడి ఘటనకు సంబంధించి కేసు నమోదై రోజులు గడుస్తున్నప్పటికీ, పలువురు నిందితులు ఇప్పటికీ పరారీలో ఉండడం తీవ్ర చర్చకు దారితీసింది. దర్యాప్తు జరుగుతోందని పోలీసులు చెబుతున్నప్పటికీ, ప్రధాన నిందితులు ఇంకా పోలీసుల అదుపులోకి తీసుకోకపోవడం బాధిత కుటుంబంతో పాటు స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ప్రధాన సూత్రధారులు స్వేచ్ఛగా తిరుగుతున్నారనే ప్రచారం


స్థానికంగా వినిపిస్తున్న ప్రచారం ప్రకారం, ఈ ఘటనకు ప్రధాన సూత్రధారులుగా భావిస్తున్న ముగ్గురు వ్యక్తులు పోలీసు శాఖ అంటే ఎలాంటి భయం లేకుండా ఇతర ప్రాంతాల్లో తిరుగుతూ టూర్లు ఎంజాయ్ చేస్తున్నట్లు జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు నిజంగా వారిని వెతుకుతున్నారా.? లేక కేవలం దర్యాప్తు పేరుతో కాలయాపన చేస్తున్నారా.? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

### సీడీఆర్ తీస్తే ఆచూకీ దొరుకుతుందనే అభిప్రాయం

దర్యాప్తులో భాగంగా చట్టబద్ధమైన విధానంలో మొబైల్ కాల్ డీటెయిల్ రికార్డులు (సిడిఆర్) లొకేషన్ విశ్లేషణ వంటి సాంకేతిక ఆధారాలను వినియోగిస్తే పరారీలో ఉన్న నిందితుల ఆచూకీ సులభంగా లభించే అవకాశం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే పోలీసులు ఆ దిశగా చొరవ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికంగా సంచలనం సృష్టించిన ఈ కేసుని ఎందుకు నీరుగరుస్తున్నారన్న విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఇలా అధికారులు నిర్లక్ష్యం చేస్తే దాడి చేసిన వాళ్లకు చట్టంపై భయం లేకుండా పోతుందని దానితో భవిష్యత్తులో మరింత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశాలు ఏర్పడతాయి.

### సాంకేతిక యుగంలోనూ నిందితులు దొరకకపోవడం ఆశ్చర్యమేనా.?

సీసీ కెమెరాలు, మొబైల్ టవర్ లొకేషన్లు, డిజిటల్ ఆధారాలు అందుబాటులో ఉన్న ఈ రోజుల్లోనూ నిందితులను గుర్తించలేకపోవడం విచిత్రంగా ఉందనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. సాంకేతికంగా బలమైన దర్యాప్తు జరిగితే నిజాలు త్వరగా బయటపడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




### రాజకీయ అండ ఉందనే ఆరోపణలు

ఈ కేసులో కొందరు రాజకీయ నాయకులు నిందితులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అదే కారణంగా దర్యాప్తు వేగం పూర్తిగా తగ్గిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. కానీ అధికారుల మౌనం చూస్తే ఈ దిశగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### బాధిత కుటుంబంలో భయాందోళనలు

ప్రధాన నిందితులు ఇంకా అరెస్టు కాకపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు సమాచారం. చట్ట వ్యతిరేకతకు పాల్పడ్డ నిందితులు బయట తిరుగుతున్నారనే ప్రచారం కారణంగా మళ్లీ ఎలాంటి ఘటన జరుగుతుందోననే భయం వారిని వెంటాడుతోందని స్థానికులు చెబుతున్నారు.

### చట్టం ముందు అందరూ సమానమేనా.?

విఐపి ల విషయంలో వేగంగా స్పందించే పోలీసులు, సామాన్యులకు సంబంధించిన ఈ కేసులో మాత్రం ఎందుకు అదే వేగాన్ని చూపడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానమే అన్న పదం నిజమైతే ఈ కేసులోనూ అదే సూత్రం అమలు కావాలని ప్రజలు కోరుతున్నారు.

### పోలీసులపై పెరుగుతున్న అనుమానాలు

నిందితులు అందుబాటులో ఉన్నప్పటికీ అరెస్టులు జరగడం లేదనే ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వారం రోజులు గడిచిన ఇంకా నిర్లక్ష్యం జరుగుతోందని దీనివల్ల పోలీసు శాఖ పనితీరుపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలకు తెరపడాలంటే దర్యాప్తులో వేగం పెంచి, చట్టప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలన్న డిమాండ్

ఈ కేసులో ఉన్నత పోలీసు అధికారులు స్వయంగా జోక్యం చేసుకుని దర్యాప్తు పురోగతిని సమీక్షించాలని, పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టం ముందు నిలబెట్టాలని స్థానికులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇంత పెద్ద సంఘటనపై ఉన్నత అధికారులు కూడా మౌనం వహించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఉన్నత అధికారుల మౌనం అసాంఘిక కార్యకలాపాలకు మార్గం గా మలుచుకునే అవకాశాలు ఉన్నాయి.

### ప్రజలు ఎదురుచూస్తున్నది న్యాయం.. ఎప్పుడు.?

పోలీసులు కేసు నమోదు చేయడం ఒక్కటే సరిపోదని, నిందితులను చట్టం ముందు నిలబెట్టి బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ అసలు బాధ్యత అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ కేసులో ఇంత ఆలస్యం జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని వెంటనే పోలీసులు తీసుకునే తదుపరి చర్యలే పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని నిర్ణయిస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు.

# బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తాడు

- బండి భగీరథ్ కేసులో హైకోర్టుకు పోలీసులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బండి సాయి భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని తెలంగాణ పోలీసులు హైకోర్టును కోరారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోక్సో కేసులో ఈ మేరకు పోలీసులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పోలీసులు తమ అఫిడవిట్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. విజయవర్ధన్ జులై 3న దాఖలు చేసిన కౌంటర్‌లో పలు కీలక వివరాలను వెల్లడించారు. 17 ఏళ్ల బాలికతో పరిచయం పెంచుకున్న భగీరథ్, ఆమెను లోబర్చుకుని 2025 నుంచి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని శ్రీరామ్ గార్డెన్స్, నానక్‌రామ్‌గూడలోని గోల్ఫ్ ఎడ్జ్ అపార్ట్‌మెంట్స్‌లో ఈ ఘటనలు జరిగినట్లు తెలిపారు. ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న భగీరథ్, తాను నిర్దోషినని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను ఈ కేసులో ఇరికించారని ఆరోపిస్తూ రెగ్యులర్ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయస్థానం, తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది.

# హైదరాబాద్‌లో భారీ మోసం

- కార్ల వ్యాపారం పేరుతో రూ.1.58 కోట్లకు టోపీ!



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి మోసం వెలుగుచూసింది. సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారంలో అధిక లాభాలు చేకూరుస్తామని నమ్మించి, ఓ దంపతులు పలువురి నుంచి సుమారు రూ. 1.58 కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. కార్స్24 ప్రతినిధులుగా చలామణి అవుతూ ఈ ఘరానా మోసానికి తెరలేపిన నిందితులపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుల్లో ఒకరైన రయీస్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ఉదంతం బయటపడింది. నిందితుడైన వాజిద్ అహ్మద్ ఖాన్ తనకు వ్యక్తిగతంగా పరిచయమని, గత నవంబర్‌లో తనను సంప్రదించాడని రయీస్ తెలిపారు. కార్స్24 సంస్థ ద్వారా పాత కార్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని అధిక లాభాలకు విక్రయించవచ్చని, అయితే తన వద్ద సరిపడా పెట్టుబడి లేదని వాజిద్ నమ్మబలికాడు. పెట్టుబడికి పూర్తి భద్రతతో పాటు ఆకర్షణీయమైన లాభాలు వస్తాయని వాజిద్ ఇచ్చిన హామీని నమ్మిన రయీస్, సుమారు రూ. 58 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. ఈ మొత్తాన్ని వాజిద్‌తో పాటు అతని భార్యకు చెందిన బ్యాంకు ఖాతాలకు వివిధ విడతల్లో బదిలీ చేసినట్లు రయీస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రయీస్‌తో పాటు అతని స్నేహితులు, ఇతర పరిచయస్తుల నుంచి కూడా నిందితులు ఇదే పద్ధతిలో భారీగా పెట్టుబడులు సేకరించారు. బాధితులందరి నుంచి వసూలు చేసిన మొత్తం రూ. 1.58 కోట్లు దాటినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- ఇంధనం అందించే దేశాల సంఖ్యను 40కి పెంచుకున్నామన్న మోదీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన 21వ శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా అధిగమించిందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. సరైన సమయంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, వ్యూహాత్మక ప్రణాళికలు మరియు పటిష్ఠమైన దౌత్యం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. శనివారం రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లాలో ఒక భారీ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. “నవ భారత సంకల్పం, కృషితో 21వ శతాబ్దపు అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని మనం అధిగమించాం” అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా హర్ముజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల్లో ఇంధన సరఫరాకు తీవ్ర విఘాతం ఏర్పడిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో సంక్షోభాన్ని ముందుగానే అంచనా వేసి, జాతీయ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు, దౌత్య సంబంధాల ద్వారా చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఇంధన సంక్షోభం తలెత్తిన సమయంలో వినియోగదారులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వ రంగ చమురు సంస్థలు రూ. 75,000 కోట్లకు పైగా నష్టాలను భరించాయని, ప్రభుత్వం వారికి పూర్తి అండగా నిలిచిందని ప్రధాని వివరించారు. దౌత్యపరమైన చొరవతో, మనకు ఇంధనం అందించే దేశాల సంఖ్యను 25 నుంచి 40కి పెంచుకున్నామని, దీనివల్ల దేశంలో ఎక్కడా కొరత ఏర్పడకుండా చూడగలిగామని తెలిపారు. కొందరు ప్రతిపక్ష నేతలు ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసినప్పటికీ, ప్రభుత్వం తెరవెనుక చేసిన కృషి చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఈ విజయం ‘ఆత్మనిర్భర్ భారత్’ స్ఫూర్తికి నిదర్శనమని ఆయన కొనియాడారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588